PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 20 | విజయవాడ, ఆదివారం 20 ఆగస్టు 2023 | 12 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 20 August 2023 | Rs

విదేశీ రుణాలన్నీ 'యెన్'లోకి

- కరెన్సీ మార్చాలంటూ రాష్ట్రం విజ్ఞప్తి
- కేంద్రానికి లేఖ రాసిన ఆర్థికశాఖ

గుండెలను పిండేశాయి

- సహాయక శిబిరాల్లో బాధితుల వ్యథార్థ గాథలపై ఏచూరి

ప్రశాంతంగా పంచాయతీల ఉపపోరు

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఉప ఎన్నికలు చిన్నచిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. 35 సర్పంచ్ స్థానాలకు, 245 వార్డు సభ్యులు స్థానాలకు శనివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పోలింగ్ జరిగింది. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమైంది. కొన్ని చోట్ల వైసిపి మద్దతుదారులు, టిడిపి మద్దతుదారుల మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయి. ఏలూరు జిల్లా పెదపాడు మండలం వీరమ్మకుంట పంచాయతీలో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ గ్రామంలోకి రానీయకుండా టిడిపి నేత, మాజీ ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్‌ను పోలీసులు అడ్డుకున్నారు. వైసిపి ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి అనుమతి ఇవ్వడంతో వివాదం నెలకొంది.

- శ్రీకాకుళం జిల్లాలో నాలుగు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా మూడు చోట్ల వైసిపి, ఒకచోట టిడిపి మద్దతుదారులు గెలుపొందారు. పది వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా ఆరింటిలో వైసిపి, నాలుగింటిలో టిడిపి మద్దతుదారులు విజయం సాధించారు.
- విజయనగరం జిల్లాలో ఐదు పంచాయతీలకు ఎన్నికలు జరగ్గా మూడుచోట్ల వైసిపి, ఒక స్థానంలో టిడిపి మద్దతుదారులు, మరో స్థానంలో వైసిపి రెబల్ అభ్యర్థి గెలుపొందారు. 8 వార్డు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైసిపి మద్దతుదారులు 6, టిడిపి మద్దతుదారులు 2 స్థానాలను కైవశం చేసుకున్నారు.
- పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన ఒక్క సర్పంచ్ స్థానాన్ని, ఒక వార్డును వైసిపి మద్దతుదారుడు గెలుపొందారు.
- అనకాపల్లి జిల్లాలో ఒక సర్పంచ్ స్థానాన్ని టిడిపి మద్దతుదారు గెల్చుకున్నారు. తొమ్మిది వార్డులకు ఎన్నికలు జరగ్గా వైసిపి మద్దతుదారులు ఎక్కువ వార్డులను గెల్చుకున్నారు.
- విశాఖ జిల్లాలో ఎన్నిక జరిగిన ఒక్క వార్డునూ వైసిపి మద్దతుదారుడు విజయం సాధించారు.
- అల్లూరి జిల్లాలో 14 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగ్గా వైసిపి బలపరిచిన వారే ఎక్కువ స్థానాల్లో గెలుపొందారు.
- పశ్చిమగోదావరి జిల్లాలోని ఒక్క సర్పంచ్ స్థానాన్ని టిడిపి మద్దతుదారుడు కైవసం చేసుకున్నారు. పది వార్డులకుగానూ వైసిపి మద్దతుదారులు 7, టిడిపి మద్దతుదారులు 3 వార్డుల్లో గెలుపొందారు.
- ఏలూరు జిల్లాలోని మూడు పంచాయతీ సర్పంచ్ స్థానాలనూ వైసిపి మద్దతుదారులు గెల్చుకున్నారు. 21 వార్డులకుగానూ వైసిపి మద్దతుదారులు 10 వార్డులు, టిడిపి మద్దతుదారులు పది వార్డులు, జనసేన మద్దతుదారు ఒక వార్డులో గెలుపొందారు.
- ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగ్గా, రెండు స్థానాల్లో వైసిపి బలపరచిన అభ్యర్థులు విజయం సాధించారు. మూడు వార్డు స్థానాలకు ఎన్నికలు జరగ్గా, రెండు చోట్ల వైసిపి బలపరిచిన అభ్యర్థులు, ఒక స్థానంలో టిడిపి బలపరచిన అభ్యర్థి గెలుపొందారు.
- కృష్ణా జిల్లాలో ఒక సర్పంచ్, 8 వార్డులకు ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌గా వైసిపి బలపరచిన అభ్యర్థి గెలుపొందారు. 8 వార్డుల్లో చెరో నాలుగు స్థానాల్లో వైసిపి, టిడిపి బలపరచిన అభ్యర్థులు విజయం సాధించారు.
- గుంటూరు జిల్లాలో టిడిపి సర్పంచ్ అభ్యర్థి విజయం సాధించారు. 3 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగ్గా రెండు టిడిపి, ఒకటి జనసేన బలపరిచిన అభ్యర్థులు గెల్చుకున్నారు.
- పల్నాడు జిల్లాలో 10వార్డు

మిగతా 2లో

'సూర్జిత్ భవన్'కు తాళాలు

- 'వియ్-20' సదస్సును అడ్డుకున్న పోలీసులు
- పలువురి ఖండన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధానిలో ప్రజల వాక్‌స్వాతంత్ర్య హక్కుపై పట్టపగలు దాడి జరిగింది. జి-20 సమావేశాలను పురస్కరించుకుని 70కిపైగా వివిధ ప్రజా, కార్మిక, పౌరసంఘాలు జరపతలపెట్టిన 'వియ్20 పీపుల్స్ సమ్మిట్'ను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తన అధీనంలోని ఢిల్లీ పోలీసులను ఉసిగొలిపింది. మేధోమథనాలకు, ప్రజాతంత్ర చర్చలకు, అభ్యుదయ కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్ గేట్లకు పోలీసులు తాళాలు వేశారు. శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటన కలకలం రేపింది. పెద్దసంఖ్యలో ప్రజాతంత్ర వాదులు, మేధావులు పోలీసుల తీరుకు వ్యతిరేకంగా గొంతెత్తారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశపోకడలను సిపిఎం పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. అసమ్మతిని అణచివేసే ఇటువంటి దుశ్చర్యలను వెంటనే ఆపాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. అన్ని వైపుల నుంచి నిరసనాగ్రహాలు వ్యక్తం కావడంతో పోలీసులు వెనక్కి తగ్గారు.

ఏం జరిగింది?

సెప్టెంబరు మొదటి వారంలో జరిగే జి-20 శిఖరాగ్ర సదస్సును పురస్కరించుకుని శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు 'వియ్-20' సదస్సును నిర్వహించాలని ప్రజా సంఘాల వేదిక నిర్ణయించింది. దీనికి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన మేధావులు, ఆర్థికవేత్తలు, రాజకీయనేతలు, పాత్రికేయులు తరలివచ్చారు. పార్టీల కతీతంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో వివిధ అంశాలపై ప్రత్యామ్నాయ విధానాలను చర్చిస్తున్నారు. తొలిరోజైన శుక్రవారం సదస్సు ప్రశాంతంగానే జరిగింది. రెండవ రోజైన శనివారం ఉదయాన్నే పెద్దసంఖ్యలో పోలీసులు సదస్సు జరుగుతున్న హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్ వద్దకు దూసుకొచ్చారు. ప్రధాన గేటుకు తాళాలు వేశారు. సదస్సుకు అనుమతి లేదని చెబుతూ బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. అక్కడకు చేరుకున్న వారిని బలవంతంగా పంపివేసే ప్రయత్నం చేశారు.

సూర్జిత్ భవన్‌కు తాళాలు వేయడంతో బయట ఉండిపోయిన మేధావులు

వెళ్లకపోతే భవనాన్ని సీజ్ చేస్తామని బెదిరించారు. అప్పటికే పలువురు సమావేశ మందిరంలోకి చేరుకుని ఉండటంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. లోపల ఉన్న వారు బయటకు, బయట ఉన్న వారు లోపలకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఎక్కడివారు అక్కడే చేరే పోలీసులకు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రధాని ఎందుకు భయపడుతున్నారు? : నిర్వాహకుల ప్రశ్న

'కొన్ని వందల మంది ఒక చోట

మిగతా 2లో

అసమ్మతిని అణిచేస్తున్నారు : సిపిఎం పొలిట్‌బ్యూరో విమర్శ

న్యూఢిల్లీ : జి-20కి సంబంధించిన ప్రత్యామ్నాయ విధానాలపై చర్చించేందుకు ఇక్కడ హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో ఏర్పాటు చేసిన సెమినార్ కమ్ వర్క్‌షాప్‌ను ఆపేందుకు ఢిల్లీ పోలీసులు యత్నించడాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. అసమ్మతి గళాలను నొక్కేసే ఇలాంటి యత్నాలు ఎంత మాత్రమూ సమర్థనీయం కాదు, అవాంఛనీయం కూడా అని పొలిట్‌బ్యూరో శనివారం నాడిక్కడ విడుదలజేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. సిపిఎంకి చెందిన సూర్జిత్ భవనంలో సెమినార్లతోపాటు వివిధ కార్యకలాపాలను పార్టీ నిర్వహిస్తూ వుంటుంది. త్వరలో జరగబోయే జి-20 సదస్సులో లేవనెత్తాల్సిన అంశాలపై 'వి 20' పేరిట వివిధ పౌర సమాజ సంస్థలు సమావేశాన్ని నిర్వహిస్తున్నాయి. దానికి పోలీసు అనుమతి లేదనే కారణంతో ఆ సమావేశాన్ని ఆపాలని పోలీసులు భావించారు. ప్రైవేటు భవనాల్లో ఇటువంటి సమావేశాలు లేదా సెమినార్లు జరుపుకోవడానికి ఏ పోలీసు అనుమతి అవసరం లేదని పొలిట్‌బ్యూరో స్పష్టం చేసింది. ఢిల్లీ పోలీసుల నిరంకుశ చర్యను పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది.

రాజధానిలో చర్చలు, సెమినార్లు నిర్వహించుకునేందుకు పౌరులకు గల ప్రజాస్వామ్య హక్కులో ఢిల్లీ పోలీసుల ద్వారా జోక్యం చేసుకునే ప్రయత్నాలను మోడీ ప్రభుత్వం తక్షణమే ఆపాలని సిపిఎం పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

మంచినీరు అడిగితే మూత్రం తాగమన్నారు...

- దళిత యువకునికి పోలీసుల థర్డ్ డిగ్రీ
- ఎస్ఐపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు, విఆర్‌కు బదిలీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పోలీసులను మంచినీరు అడిగితే మూత్రం తాగమన్నారని దళిత యువకుడు వడ్డి వెంకట ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. తనను అక్రమంగా నిర్బంధించారని, థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, దుర్భాషలాడారని వాపోయారు. కడియం పోలీసుల చిత్రహింసకు గురైన ఆయన రాజమహేంద్రవరంలోని బొల్లినేని ఆస్పత్రి నుంచి శనివారం డిశ్చార్జి అయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో వెంకటప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడారు. దళిత యువకుడిని నిర్బంధించి, హింసించిన కడియం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. దీంతో, ఎస్ఐపై ఎస్‌టి, ఎస్‌టి అట్రాసిటీ కేసును పోలీసులు నమోదు చేశారు. వెంకటప్రసాద్, ఆయన కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం ఉనగట్ల గ్రామానికి చెందిన ఒక వివాహితకు, ఆమె భర్తకు గొడవ జరిగింది. దీంతో, కడియం మండలం వీరవరానికి చెందిన వివాహిత తల్లిదండ్రులు ఆమెను తమ ఇంటికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె గత నెల 31న అదృశ్యమయ్యారు. దీనిపై ఆమె తల్లిదండ్రులు కడియం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె అదృశ్యమవ్వడానికి కారణమైన వ్యక్తికి దళిత యువకుడు వెంకటప్రసాద్ సహకరించాడంటూ ఈ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. వివాహిత, అనుమానితుడి ఆచూకీ

మిగతా 2లో

విద్యుత్ భారాలు తగ్గించండి

- ఎపి ఇఆర్‌సి పబ్లిక్ హియరింగ్‌లో పలువురి డిమాండ్
- సమగ్ర సమాచారం లేకపోవడంతో ఛైర్మన్ ఆగ్రహం
- విచారణ వాయిదా

కార్యక్రమంలో పాల్గొన్న ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి.నాగార్జున రెడ్డి, విద్యుత్ రంగ అధికారులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

'రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులైన సామాన్య, మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ భారం మోయలేనంతగా పడుతోంది. ఈ భారాన్ని తగ్గించండి' అని ఎపిఇఆర్‌సి పబ్లిక్ హియరింగ్‌లో పలువురు డిమాండ్ చేశారు. సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఆధ్వర్యంలో లోడ్ ఫోర్ కాస్ట్, రిసోర్స్ అండ్ ఇన్వెస్టిమెంట్ ప్లాన్, స్టేట్ ఎలక్ట్రిసిటీ ప్లాన్‌లకు సంబంధించిన 5వ, 6వ కంట్రోల్ పీరియడ్‌పై శనివారం విచారణ కార్యక్రమం జరిగింది. ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి.నాగార్జున రెడ్డి, సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి.వెంకట్రామరెడ్డి ఆధ్వర్యంలో విశాఖలో నూతనంగా ప్రారంభించిన ఎపిఇఆర్‌సి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అయితే, వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం సమగ్రంగా ఇవ్వకపోవడంతో ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారానికి సమావేశాన్ని వాయిదా వేశారు.

సాంకేతికత పెరిగాక ఛార్జీల భారమేంటి? : బాబూరావు

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు చౌక కావాలి తప్ప విపరీతంగా పెరగడం సరికాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. సమావేశం వాయిదా పడక ముందు వర్చువల్ విధానంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీలు పెరిగి ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయన్నారు. 23 నెలలుగా ట్రూఅప్ కొనసాగుతోందని, సర్దుబాటు ఛార్జీలూ వినియోగదారులను బాధిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు చెప్పిందే చేస్తానంటే ఇఆర్‌సికి ప్రణాళికలు, భవిష్యత్ అంచనాలు ఎందుకని ప్రశ్నించారు. ఇఆర్‌సి వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు కవచంలా ఉండాలే తప్ప ప్రభుత్వాల ఒత్తిడికి తలొగ్గకూడదని అన్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అదానీ, షిరిడీ సాయి వంటి సంస్థలకు కాంట్రాక్టులిచ్చి వారికి మేలుచేసే విధానం తగదని అన్నారు. వినియోగదారులకు పిపిఎలు గుదిబండలా మారతాయని హెచ్చరించారు. వ్యవసాయ

మిగతా 2లో

డిజిటల్ ఆర్థికవ్యవస్థ కోసం కృషి

బెంగళూరు జి 20 సమావేశంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : నమ్మకమైన డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఉన్నత స్థాయి నియమాల రూపకల్పన ఏకాభిప్రాయం ద్వారా జరగాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. శనివారం బెంగళూరులో జి 20 డిజిటల్ ఆర్థిక మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.. ప్రపంచవ్యాప్తంగా వచ్చే కొత్త డిజిటల్ ఉత్పత్తుల పరీక్షలు, పరిష్కారాలకు అనువైన వనరుగా భారతదేశ వైవిధ్యత ఉందని అన్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, అనేక భద్రతాపరమైన ముప్పులు, సవాళ్లు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో జి 20 సూత్రాలపై ఏకాభిప్రాయం అవసరమని అన్నారు. అందరినీ కలుపుకుని పోయే, సంపద్వంతమైన, భద్రతతో కూడిన, అంతర్జాతీయ డిజిటల్ భవితవ్యానికి పునాది వేసేందుకు జి 20లో వున్న మనకి ఒక విశిష్టమైన అవకాశం లభించిందని చెప్పారు. రైతుల, చిన్న వ్యాపారుల అవసరాలు తీర్చేలా ఈ డిజిటల్ మౌలిక వసతులు వుండాలన్నారు. కృత్రిమ మేధస్సును సురక్షితంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించేందుకు ఒక వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం వుందని అన్నారు. తొమ్మిదేళ్లుగా భారతదేశ డిజిటల్ పరివర్తనా క్రమం కనివినీ ఎరుగని రీతిలో సాగుతోందన్నారు. ఆధార్ డిజిటల్ గుర్తింపును ఆయన ఉదహరించారు.

130కోట్ల మందికి పైగా భారత పౌరులకు ఈనాడు ఇది వర్తిస్తోందన్నారు. జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు, ఆధార్, మొబైల్‌లతో భారతదేశంలో ఆర్థిక భాగస్వామ్యాన్ని విప్లవాత్మకం చేశామని చెప్పారు. ప్రతి నెలా దాదాపు వెయ్యి కోట్ల రూపాయల లావాదేవీలు యుపిఐతో జరుగుతు న్నాయని అన్నారు. అంతర్జాతీయంగా జరిగే చెల్లింపుల్లో 45శాతం వాటా భారత్‌లోనే వుందన్నారు. కృత్రిమ మేధస్సును ఉపయోగించి భాషా అనువాద వేదిక 'భాషిణి'ని రూపొందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అన్ని భారతీయ భాషల్లో ఇది అందుబాటులో వుంటుందన్నారు. భారత్ అద్భుతమైన వైవిధ్యభరితమైన దేశమని, ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమైన ప్రాయోగిక వేదికగా మారుతోందని అన్నారు. భారత్‌లో ఒక పరిష్కారానికి విజయం లభిస్తే అది ప్రపంచంలో ఎక్కడైనా సులభంగా అమలు చేయవచ్చని ప్రధాని అన్నారు.

లడఖ్‌లో ఘోరం

- 9 మంది జవాన్లు మృతి

జమ్ము: జమ్ముకాశ్మీర్‌లోని లడఖ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లడఖ్‌లోని లేహ్ జిల్లాలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై నుంచి లోతైన లోయలో పడిపోవడంతో తొమ్మిది మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ లడఖ్‌లోని నియోమాలోని ఖెరీ వద్ద శనివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. మరొకరు తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జెసిఓ) ఒకరు ఉన్నారని తెలిపారు. వాహనంలో 10 మంది సైనికులు ప్రయాణిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జవాన్లు ఖారు గ్యారిసన్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలోని లేహ్ సమీపంలోని ఖెరీ ప్రాంతానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు.

నడకదారిలో పండ్ల విక్రయాలు బంద్

- టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి యాత్రికులపై క్రూరమృగాల దాడుల నేపథ్యంలో నడక దారిలో పండ్లు, కూరగాయలపై టిటిడి నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. తిరుపతిలోని పరిపాలనా భవనంలోని పోలీసు, అటవీ, ఎస్టేట్, ఆరోగ్య శాఖల అధికారులతో సహా దుకాణదారుల నిర్వాహకులతో శుక్రవారం టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా అలిపిరి నడక మార్గంలో దాదాపు వందకు పైగా తినుబండారాలను విక్రయించే దుకాణాలు ఉన్నాయని, వీటిల్లో పండ్లు, కూరగాయలను యాత్రికులు కొనుగోలు చేసి సాధు జంతువులకు తినిపిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలోని సాధు జంతువుల కోసం పులుల రాక పెరుగుతోందని చెప్పారు. అలాగే యాత్రికులపై కూడా దాడులు చేస్తున్నాయని వివరించారు. బాలికపై దాడి జరిగిన తర్వాత దాదాపు 320కి పైగా ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే 36 బోన్లను ఏర్పాటు చేశామని, 50 రోజుల్లోనే మూడు చిరుతలు బోన్‌లో చిక్కాయని చెప్పారు. అలాగే కెమెరాల ద్వారా మరో మూడు చిరుతలు సంచరిస్తున్నట్లు టిటిడి అధికారులు గుర్తించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అక్రమాలను ఎదిరించి గెలిచిన టిడిపి అభ్యర్థులు

- ఉప ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



పంచాయతీ ఉప ఎన్నికల ప్రక్రియలో కొన్నిచోట్ల పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, వైసిపి అక్రమాలకు తెగబడినా అన్నింటినీ ఎదిరించి తమ పార్టీ అభ్యర్థులు గెలుపొందారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. పోటీ చేసి విజయం సాధించిన సర్పంచులు, వార్డు మెంబర్లను శనివారం ఆయన ఒక ప్రకటనలో అభినందించారు. గతంలో వైసిపి చేతిలో ఉన్న ఈ స్థానాలను ఉప ఎన్నికల్లో టిడిపి కైవసం చేసుకోవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం రోజురోజుకూ ప్రజల మద్దతు కోల్పోతోందని అన్నారు. అందుకే ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు చైతన్యంతో వైసిపిని ఓడించి టిడిపిని గెలిపిస్తున్నారని తెలిపారు. తమ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న విషయం పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాల ద్వారా బయటపడిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు అన్నారు. వైసిపి నేతల అరాచకం, అధికార గణాన్ని అడ్డుపెట్టుకుని అనేక ప్రతిబంధకాలు సృష్టించినా టిడిపి అభ్యర్థులు విజయం సాధించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాజధానిలో అభివృద్ధి జాడలేదు

- కొనసాగుతున్న విధ్వంసం : లోకేష్
- 2500 కిలో మీటర్ల మైలు రాయిని దాటిన యువగళం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజావేదికతో ప్రారంభమైన కూల్చివేతల పర్వం నాలుగున్నర ఏళ్లుగా కొనసాగుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. రాజధానిలో అభివృద్ధి జాడలేదన్నారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర గుంటూరు జిల్లాలో ముగిసింది. తాడేపల్లి మండలం సీతానగరంలో లోకేష్ పాదయాత్ర 2500 కిలోమీటర్లకు చేరుకుంది. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. టిడిపి అధికారంలోకి వస్తే పేదలకు 20 వేల ఇళ్లు నిర్మించి ఇస్తామని, అసైన్డ్, కొండ, వాగు, అటవీ, రైల్వే, ఇతర భూముల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తానని హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 2019లో వైసిపి అధికారంలోకి రాగానే కూల్చివేసిన ప్రజావేదిక వద్ద లోకేష్ సెల్ఫీ దిగారు. ప్రకాశం బ్యారేజి వద్ద మత్స్యకారులతో మాట్లాడారు. కృష్ణానదిలో పడవలలో ఉన్న మత్స్యకారులతో ఆయన సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి అధికారంలోకి రాగానే మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొండవీటి వాగు వద్ద బోట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో తాము తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. తమకు పూర్వవైభవం తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలని కోరుతూ కృష్ణా నదిలో పడవలలో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా నుంచి వచ్చిన పాదయాత్ర ప్రకాశం బ్యారేజ్ వద్ద విజయవాడలోకి అడుగుపెట్టింది. లోకేష్‌కు టిడిపి నేతలు కనకమేడల రవీంద్ర, గద్దె రామమోహనరావు, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా మహేశ్వరరావు, బొండా ఉమా, బుద్ధా వెంకన్న, వై.రాజేంద్రప్రసాద్, జలీల్‌ఖాన్, మండలి బుద్ధప్రసాద్, నాగుల్ మీరా, కొనకళ్ల నారాయణరావు తదితరులు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర కెనాల్‌రోడ్డులో వినాయకుడిగుడి, కాళేశ్వరరావు మార్కెట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, పోలీసు కంట్రోల్ రూమ్, ఏలూరు రోడ్డు, విశాలాంధ్ర రోడ్డు మీదుగా ఎంజి రోడ్డులోకి ప్రవేశించింది. శనివారం రాత్రి నగరంలోని ఎ కన్వెన్‌సెంటర్ సమీపంలో లోకేష్ బస చేశారు.

కూల్చివేసిన ప్రజావేదిక వద్ద సెల్ఫీ తీసుకుంటున్న లోకేష్

గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి శ్రేణులతో కిక్కిరిసిన ప్రకాశం బ్యారేజి

విదేశీ రుణాలన్నీ 'యెన్'లోకి

- కరెన్సీ మార్చాలంటూ రాష్ట్రం విజ్ఞప్తి
- కేంద్రానికి లేఖ రాసిన ఆర్థికశాఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల ద్వారా తీసుకుంటున్న రుణాలపై వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. వివిధ దేశాల నుంచి తీసుకుంటున్న ఈ రుణాలను ఒకే దేశ కరెన్సీకిందకు మార్పు చేసేందుకు ఆలోచన చేస్తోంది. అయితే ఇది కేంద్రం తీసుకోవాల్సిన నిర్ణయం కావడంతో తాజాగా కేంద్ర ఆర్థికశాఖకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిసింది.రాష్ట్రంలో అమలు చేస్తున్న అనేక పథకాలకు సంబంధించి కేంద్ర సాయంతో అనేక విదేశీ సంస్థల నుంచి రుణాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో ఎక్కువగా అమెరికన్ డాలర్, యూరో కరెన్సీ, జపాన్ యెన్, అంతర్జాతీయ ద్రవ్య నిధికి సంబంధించిన ఎక్స్‌డిఆర్ కరెన్సీల ద్వారానే చెల్లింపులు చేయాల్సి వస్తోంది. ఎక్కువగా అమెరికన్ డాలర్‌తోనే చెల్లింపులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటిపై వడ్డీ 6.30 శాతంగా ఉంటోంది. ఇది ఖజానాపై అధిక భారంగా మారుతోంది. జపాన్‌కు చెందిన యెన్ కరెన్సీకి వడ్డీ రేట్లు తక్కువగా ఉండటంతో మొత్తం రుణాలను ఆ కరెన్సీ కిందకు మార్పు చేయాలని రాష్ట్ర అధికారులు కోరుతున్నారు. అధిక వడ్డీ కారణంగా ఇతర సమస్యలు కూడా తలెత్తుతున్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకు ఆర్థిక వెసులుబాటు వేస్ అండ్ మీన్స్‌పైనా ఈ అధిక వడ్డీ రేట్లు ప్రభావం చూపిస్తున్నట్లు సమాచారం. ఇదే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. అందుకే అన్ని కరెన్సీలను ఒకే కరెన్సీకిందకు తీసుకురావాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

అడ్డగోలు భూ కేటాయింపులను నిరూపించండి

- మంత్రి బొత్స సవాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

తమపై ఓ పత్రిక ఇష్టం వచ్చినట్టు వార్తలు రాస్తోందని, అడ్డగోలుగా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో మాకు ప్రభుత్వం భూములను కేటాయించిందని ఆధారాలతో నిరూపిస్తే వాటిని ఆ పత్రిక అధినేతకు రాసిస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రానికి 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు తెలంగాణలో ఆస్తులను విపరీతంగా సంపాదించుకున్నారని తెలిపారు. విశాఖలోని మద్దిలపాలెంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండెకరాలతో హైదరాబాద్‌కు వచ్చిన చంద్రబాబుకు అన్ని లక్షల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు.

చంద్రబాబు, లోకేష్, పవన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ వైసిపి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు ఒక్కడే రోజుకు నాలుగు అబద్ధాలను జనం మీదకు వదిలేవాడని, నేడు ఆయన కొడుకు, దత్తపుత్రుడైన పవన్ తోడయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రత్యేక హోదాను ఎవరు తాకట్టు పెట్టారో చంద్రబాబు చెప్పాలని నిలదీశారు. తాము ఇప్పటికీ ప్రత్యేక హోదా సాధనకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రుషికొండ మీద ప్రభుత్వ నిబంధనల ప్రకారమే భవనాలు కడుతున్నామని తెలిపారు.

ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఫొటోగ్రఫీ వ్యవస్థాపకులు లూయీస్ డాగ్రే, నిప్పీ జోసెఫ్‌ల చిత్రపటాల వద్ద శ్రీనివాసరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పెరిగిన డిజిటలైజేషన్‌తో సామాన్య ఫొటోగ్రాఫర్లకు ఉపాధి దొరకడం కష్టంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో చాలా మంది ఫొటోగ్రాఫర్లు తిండిలేక మరణించడం సమస్య తీవ్రతను తెలుపుతుందన్నారు. శుభ కార్యాలు జరిగితేనే వీరికి ఉపాధి ఉంటుందని, ఏటువంటి కార్యక్రమాలూ లేని సందర్భాల్లో వీరి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సరైన ఉపాధిలేక ఎంతోమంది ఫొటోగ్రాఫర్లు రోడ్డున పడుతున్నారని, అలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఫొటోగ్రాఫర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలాగంగాధర్ తిలక్ మాట్లాడుతూ.. ఫొటోగ్రాఫర్లకు శిక్షణ ఇచ్చేందుకు అకాడమి ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. బిఆర్‌కె పోలవరపు సాంస్కృతిక సమితి ఛైర్మన్ జి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడిటరు బి తులసీదాస్, సిజిఎం అచ్యుతరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, ఆర్ట్ అకాడమీ నాయకులు రమేష్, సీనియర్ ఫొటో జర్నలిస్టులు నారాయణ, సాంబశివరావు, అప్పారావు, వెంకట్, టివి రమణ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ వ్యవస్థాపకులు లూయీస్ డాగ్రే, నిప్పీ జోసెఫ్‌లకు నివాళులర్పిస్తున్న లక్ష్మణరావు, శ్రీనివాసరావు తదితరులు

సదస్సులో పాల్గొన్న కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

'సూర్జిత్ భవన్'కు తాళాలు

(మొదటి పేజీ తరువాయి)

చేరి చర్చిస్తే ప్రధాని మోడీ ఎందుకు భయపడుతున్నారు'అని నిర్వాహకులు ప్రశ్నించారు.ఈ మేరకు విడుదల చేసిన బహిరంగ ప్రకటనలో 'దేశ మంతా పరిస్థితి ఎలా ఉందో, సుర్జీత్ భవన్ వద్ద జరిగిన సంఘటన స్పష్టం చేస్తోంది' అని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం శాంతియుతంగా జరుగుతున్నా ఎందుకు అడ్డుకోవాల్సివచ్చిందో తెలియడం లేదని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ పేర్కొన్నారు. 'ఉదయం 10.30 గంటలకు నేను లోపలికి వెళ్లాను. బయటకు రావడం కష్టంగా ఉంది.' అని ఆయన అన్నారు. 'ఇండోర్ హాళ్లలో సమావేశాలు కూడా జరగనీయరా? ' అని మేథా పాట్కర్ ప్రశ్నించారు.

జి-20 దేశాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తి చూపి, ప్రత్యామ్నాయ విధానాలను ముందుకు తేవడమే 'వియ్ 20' సదస్సు ఉద్దేశం. ఈ మూడు రోజుల సదస్సు తొలి సెషన్‌లో హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్, పర్యావరణ కార్యకర్త మేధా పాట్కర్, ప్రొఫెసర్ జయతి ఘోష్, మనోజ్ ఝా, హర్ష్ మందిర్, ప్రొఫెసర్ అరుణ్ కుమార్, బృందాకరత్, హన్నన్ మొల్లా, రాజీవ్ గౌడ తదితరులు మాట్లాడారు. జి-20 సదస్సుకు ప్రకటనల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 51 కోట్లు ఖర్చు చేస్తోందని వక్తలు విమర్శించారు. సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను బుల్డోజర్లతో ప్రభుత్వం తొలగిస్తుండడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జి-20 ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో దీనిని బట్టే అర్థమవుతోందని అన్నారు. ఈ సదస్సుకు ప. బెంగాల్, బీహార్, జార్ఖండ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రశాంతంగా పంచాయతీల ఉపపోరు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులకు పోటీ నిర్వహించగా టిడిపి 6, వైసిపి 4 గెలుపొందారు.

- ప్రకాశం జిల్లాలో ఒక సర్పంచ్ స్థానానికి ఎన్నిక జరగ్గా టిడిపి మద్దతుదారుడు విజయం సాధించాడు. 15 వార్డులకు ఎన్నికలు జరగ్గా వైసిపి మద్దతుదారులు ఏడుగురు, టిడిపి మద్దతుదారులు ఎనిమిది మంది గెలుపొందారు.
- బాపట్ల జిల్లాలో ఒక సర్పంచ్ స్థానానికి ఎన్నిక జరగ్గా వైసిపి మద్దతుదారుడు విజయం సాధించారు. 13 వార్డులకుగానూ వైసిపి మద్దతుదారులు ఏడుగురు, టిడిపి మద్దతుదారులు ఎనిమిది మంది విజయం సాధించారు.
- వైఎస్‌ఆర్ జిల్లాలో ఎన్నిక జరిగిన ఒక పంచాయతీ స్థానాన్ని వైసిపి మద్దతుదారుడు గెల్చుకున్నారు.
- అన్నమయ్య జిల్లా రెండు పంచాయతీ వార్డులకు ఎన్నికలు జరగ్గా వైసిపి మద్దతుదారు ఒక వార్డు, టిడిపి మద్దరుదారు మరో వార్డులో విజయం సాధించారు.
- తిరుపతి జిల్లాలో ఒక సర్పంచ్, ఏడు వార్డులకు ఎన్నికలు జరగ్గా వైసిపి మద్దతుదారులే గెలుపొందారు.
- అనంతపురం జిల్లాలో ఒక స్థానానికి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి మద్దతుదారుడు, 11 వార్డులకు జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు ఐదుగురు, వైసిపి మద్దతుదారులు ఆరుగురు విజయం సాధించారు.
- శ్రీ సత్యసాయి జిల్లాలో ఒక స్థానానికి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వైసిపి మద్దతుదారుడు గెలుపొందారు. 13 వార్డులకుగానూ ఏడు వార్డుల్లో టిడిపి మద్దతుదారులు, ఆరు వార్డుల్లో వైసిపి మద్దతుదారులు గెలుపొందారు.
- నంద్యాల జిల్లాలో ఒక సర్పంచ్ స్థానాన్ని వైసిపి గెల్చుకుంది.

'ఉక్కు' రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు జె.రామకృష్ణ, ఎన్.రామారావు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 919వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ బ్లాస్టఫర్నేస్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. ఉక్కు ప్రయివేటీకరణ అంశంపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా కార్మిక వర్గం దీక్షలు చేపడుతున్నా, ధర్నాలకు, ఆందోళనలకు దిగినా మోడీ సర్కారులో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. పోరాటాల ద్వారా ఏర్పాటైన ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు సాయిరాం, సైన్ బాబు, ఆర్.వెంకటరావు, వీరాస్వామి, మధు, డి.శ్రీనివాస్, మంత్రి రవికిరణ్, జయ కుమార్ పాల్గొన్నారు.

శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

తిరుమల : నవంబరు నెలకు సంబంధించిన శ్రీవారి సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ కోసం ఆగస్టు 19న ఉదయం 10 గంటల నుండి 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన యాత్రికులు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను ఆగస్టు 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టికెట్లను ఆగస్టు 22వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు, ఆగస్టు 23న అంగప్రదక్షిణం, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం, వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్లు ఆగస్టు 24 ఉదయం 10 గంటలకు, గదుల బుకింగ్ ఆగస్టు 25వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.

అపరిశుభ్ర వాతావరణంలో చదువులా?

- కదిరి ఎంఇఒపై ప్రవీణ్ ప్రకాష్ ఫైర్

ప్రజాశక్తి-కదిరి టౌన్ (సత్యసాయి జిల్లా)

'ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను పశువుల్లా భావిస్తున్నావా.. అపరిశుభ్రత వాతావరణంలో చదువులు చెబుతారా?' అని శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండల విద్యాధికారి చెన్నకృష్ణపై రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కదిరి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా వీవర్స్ కాలనీలోని ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఇరుకు గదుల్లో పాఠశాల నిర్వహణ, ఆవరణంలో అపరిశుభ్రత, మెనూ ప్రకారం భోజనం ఇవ్వలేదనే తదితర సమస్యలను ఆయన గుర్తించారు. ఈ సమస్యల పరిష్కారంలో విఫలం అయ్యారంటూ కదిరి ఎంఇఒపై ఆగ్రం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

సమస్యలపై వినతులు

పలు సమస్యలపై ప్రవీణ్ ప్రకాష్‌కు పలు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతులు అందజేశారు. నాడు-నేడులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని విరమించుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్‌సి నిర్వహించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి, ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు శ్రీధర్‌రెడ్డి వినతిపత్రం ఇచ్చారు.

విద్యుత్ భారాలు తగ్గించండి

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు డిబిటి పేర పంప్‌సెట్లకు మీటర్లు బిగించడం, వినియోగదార్లకు స్మార్ట్ మీటర్లను అప్పులు చేసి ఇవ్వడం దేనికని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యం షాపులను ఆసక్తిగా నిర్వహిస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం విద్యుత్ రంగంలో ఎందుకు పిపిఎలు, కార్పొరేట్లకు ఎంట్రీ ఇచ్చి ప్రైవేట్‌కు ఆహ్వానం పలుకుతోందని ప్రశ్నించారు. ఉద్యోగులకు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి, ఇంజినీర్లకు మెరుగైన వేతనాలివ్వాలని కోరారు. పిఆర్‌సి ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోతే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు ఎలా డబ్బులొచ్చాయన్నారు.

విద్యుత్ రంగానికి హాని : వేణుగోపాలరావు

విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాలరావు మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్ల సమాచారం కూడా కొన్ని డిస్కంల నుంచి రావడం లేదని అన్నారు. ఇక విద్యుత్ అవసరాలను ఎలా చేరుకోగలుగుతారన్నారు. ఉత్పత్తి పెరుగుదలకు ప్రణాళిక ఏంటి ? పంప్డ్ స్టోరేజ్, హైడల్ ప్రాజెక్టుల వంటి వాటిని ఎపి జెన్‌కో ఎందుకు నిర్వహించలేదు ? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ విధానంతో అంతటినీ క్రోనీలకు అప్పగించడం వల్ల దేశ విద్యుత్ రంగం సర్వ నాశనమవుతోందని తెలిపారు. వ్యవసాయ రంగం ఇప్పటికే దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సమగ్ర సమాచారం ఏదీ : జస్టిస్ సివి నాగార్జునరెడ్డి

విద్యుత్ రంగంలో అమలు జరుగుతున్న విధానం, స్టేక్ హోల్డర్లు అడిగిన పలు ప్రశ్నలు, ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు సంబంధించిన ప్రణాళికల అంచనాలపై విద్యుత్ డిస్కాంల నుంచి వెల్లడైన సమాచారం సమగ్రంగా లేదని ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి అన్నారు. పలువురు ముందస్తుగా అడిగిన సందేహాలకు సమాధానాలు ఇవ్వలేదన్నారు. దీనివల్ల మరో వారం గడువు తీసుకుని రెండోసారి పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఒకానొక దశలో సిపిడిసిఎల్ డైరెక్టర్ జయభారతిరావు ఇచ్చిన సమాధానంపై ఆయన మండిపడ్డారు. పలువురు విద్యుత్ రంగ నిపుణులు, స్టేక్ హోల్డర్‌లు కోరిన సమాచారాన్ని ఎందుకు ఇవ్వలేదని, కాస్ట్ ఎనాలసిస్ నివేదికలు వారికి ఇచ్చి ఉండాల్సిందని, ఇవేమీ రహస్య పత్రాలు కావని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

విద్యుత్ అధికారి జగన్నాథశర్మ మాట్లాడుతూ కోల్‌మైన్స్‌కు ఎపి దూరమైందన్నారు. హైడ్రో వనరులు తక్కువగా ఉన్నాయని రైల్వే ఫేర్ కూడా గతంతో పోల్చితే 40 శాతం పెరిగిపోయిదని తెలిపారు. అందువల్ల కొన్ని ఛార్జీలు పెరుగుతున్నాయని వెల్లడించారు. పోలవరం, సీలేరులో అదనపు కెపాసిటీ గురించి లెక్కలు వివరిస్తున్న సమయంలో నాగార్జునరెడ్డి జోక్యం చేసుకుని సమగ్రంగా సమాచారం ఉందా ? అని ప్రశ్నించగా లేదని సదరు అధికారి నుంచి సమాధానం వచ్చింది. దీంతో పబ్లిక్ హియరింగ్‌ను నాగార్జునరెడ్డి వాయిదా వేశారు.

మూత్రం తాగమన్నారు...

(మొదటి పేజీ తరువాయి)

బాధిత యువకుడు

తెలియలేదు. దీంతో, దళిత యువకుడిని ఈ నెల 17వ తేదీ సాయంత్రం కడియం పోలీసులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకొని థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. మంచినీళ్లు ఇవ్వమన్నా ఇవ్వలేదు. మూత్రం తాగు అని హేళనగా మాట్లాడారు. పోలీసుల చిత్రహింసల వల్ల దళిత యువకుడు అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీంతో, అదే రోజు రాత్రి ఆ యువకుడిని పోలీసులు కడియం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి బొల్లినేని ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం వెలుగులోకి రాకుండా ఉండేందుకు మధ్యవర్తుల ద్వారా పోలీసులు రూ.12 లక్షలు ఆశ చూపారు. దళిత యువకుడిని దాడి చేసిన కడియం ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత, ప్రజాసంఘాలు ఆందోళనకు దిగాయి. పోలీసులు ఎలాంటి థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించలేదని రాజమహేంద్రవరం దక్షిణ మండల డిఎస్‌పి కె.శ్రీనివాసులు వివరణ ఇచ్చారు. కాకినాడ ఇన్‌ఛార్జి ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్, అడిషనల్ ఎస్‌పి రజని విచారణ నిర్వహిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్ఐ శివాజీపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. ఆయనను ఉన్నతాధికారులు విఆర్‌కు పంపారు. ప్రస్తుతం యువకుడు మాట్లాడే, నిలబడలేని స్థితిలో ఉన్నారు.

గన్నవరం ఎమ్మెల్యే కాన్వాయ్‌కు ప్రమాదం

ప్రజాశక్తి-గన్నవరం (కృష్ణాజిల్లా)

కృష్ణా జిల్లా గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌కు ప్రమాదం జరిగింది. ఈ సంఘటన తెలంగాణలోని సూర్యాపేట జిల్లా ఖాసింపేట వద్ద శనివారం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే వంశీ తన అనుచరులతో కలిసి విజయవాడ నుండి హైదరాబాద్‌కు రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యంలో సూర్యాపేట జిల్లా ఖాసింపేట వద్ద జాతీయ రహదారిపై ఆయన కాన్వాయ్‌లోని ఓ వాహనం పాక్షికంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మిగిలిన వాహనాలతో ఎమ్మెల్యే వంశీ సురక్షితంగా హైదరాబాద్‌కు చేరుకున్నారు.

రవీంద్రనాథ్ మృతిపట్ల చంద్రబాబు సంతాపం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి కెఎస్ జవహర్ సోదరుడు, టిడిపి నేత కొత్తపల్లి రవీంద్రనాథ్ మృతిపట్ల టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సంతాపం ప్రకటించారు. తిరువూరులో పార్టీ బలోపేతం కోసం రవీంద్రనాథ్ కృషి చేశారని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రవీంద్రనాథ్ మృతి బాధాకరమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు.

పరిహారం, ప్యాకేజీలు ప్రశ్నార్థకం

- 'వెలిగొండ' ప్రారంభ గడువు అక్టోబర్
- ఆందోళనలో నిర్వాసితులు

వెలిగొండ ప్రాజెక్టు (ఫైల్)

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టును అక్టోబర్‌లోగా పూర్తి చేసి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. ఆయన గతంలో ప్రకటించిన గడువులు పెరుగుతూ వచ్చాయి. తాజాగా చేసిన ప్రకటన ప్రకారం ఈ ప్రాజెక్టు పూర్తికి రెండు నెలల సమయం కూడా లేదు. సిఎం చెప్పినట్లుగా అక్టోబరులో ప్రారంభిస్తే నిర్వాసితులందరికీ పరిహారం, ప్యాకేజీలు, పునరావాసం ముందుకొచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభిస్తామని గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఏటా ప్రారంభ తేదీని మారుస్తూ నాలుగేళ్లకుపైగా గడిపేశారు. దీంతో, ఆయకట్టు రైతుల కలలు సాకారం కావడం లేదు. గతేడాది జిల్లాకు వచ్చిన సందర్భంగా చీమకుర్తిలో తాజా గడువును 20023 అక్టోబర్‌గా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ ప్రాజెక్టును ప్రారంభించాకే ఎన్నికలకు వెళ్తానన్నారు. ప్రాజెక్టును ప్రారంభించడానికి ప్రస్తుతం నిర్మాణపరమైన అవరోధాలు ఏమీ లేవు. మొదటి సొరంగం పనులు పూర్తయ్యాయి. రెండో సొరంగం పనులు జరుగుతున్నాయి. నీటిని వదిలేందుకు అవసరమైన పనులు నెల రోజుల్లో పూర్తి కానున్నాయని అధికారులు చెప్తున్నారు. 11 ముంపు గ్రామాల పరిధిలో 7,222 మంది నిర్వాసితులు ఉన్నారు. వీరిని తరలించే ప్రక్రియ ముందుకు సాగడం లేదు. వీరందరికీ గతంలోనే ఒన్‌టైం సెటిల్‌మెంటు కింద రూ.12.50 లక్షల చొప్పున ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఇస్తే నిర్వాసితులు అక్కడి నుంచి ఖాళీ చేస్తారని, ఆ తర్వాత ఎక్కడో ఒకచోట పునరావాసం కాలనీల్లో స్థలాలు ఇస్తే వారు ఇళ్లు కట్టుకుని ఉంటారనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. నిర్ణీత గడువుకు ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకుంది. దీనికి నిర్వాసితులు కూడా అంగీకరించారు. అక్కడ నుంచి బయటకు రావడానికి ఒప్పుకున్నారు. అయితే, ప్రభుత్వం ఇందుకు నిధులు కేటాయించలేదు.

రూ.1200 కోట్లకు పైగానే అవసరం

11 గ్రామాల నిర్వాసితులకు ఒన్‌టైం సెటిల్‌మెంటు కింద ప్యాకేజీల కోసం సుమారు రూ.1200 కోట్ల వరకూ నిధులు కావాలి. వీటి కోసం నిర్వాసితులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. ప్యాకేజీ కోసం ఇప్పటివరకూ 4,500 మందిని ఖరారు చేసింది. కొన్ని పత్రాలు సమర్పించలేదనే పేరుతో మిగతా వారిని పక్కన పెట్టింది. జాబితాల్లో పేర్లు గల్లంతైన వారంతా మళ్లీ అర్జీలు పెట్టుకున్నారు. ఈ కాలంలో పిల్లలు పెద్దలు కావడంతో నిర్వాసితుల సంఖ్య పెరిగింది. వీళ్లకు ప్యాకేజీపై ప్రభుత్వం నోరుమెదపడం లేదు.

కేవలం రెండు గ్రామాలకే ప్యాకేజీలు ఇచ్చి...

నిధులు లేవనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారి ఆలోచనలు చేస్తోందనే చర్చ సాగుతోంది. ప్రస్తుతం 11 గ్రామాల నిర్వాసితులను ఖాళీ చేయించాలంటే భారీగా నిధులు కావాలి. నీళ్ల వదిలితే ముందుగా ముంపునకు గురయ్యే సుంకేశుల, అక్కచెరువు గ్రామాల నిర్వాసితులకు తొలుత ప్యాకేజీలు ఇచ్చి ఖాళీ చేయించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు గ్రామాలే పెద్దవి. ఇక్కడే ఎక్కువ మంది నిర్వాసితులు ఉన్నారు. సుంకేశులలో 2,959 కుటుంబాలకు రూ.365 కోట్లు, అక్కచెరువులో 151 కుటుంబాలకు రూ.19.31 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. వీటితోపాటు ఇతర అవసరాల కోసం ఈ రెండు గ్రామాల వారికి మొత్తంగా రూ.500 కోట్లులోపు సరిపోతాయని చెప్తున్నారు.

నిర్వాసితుల్లో పెరుగుతున్న ఆందోళన

ఇప్పటికీ ప్యాకేజీలపై స్పష్టత లేదు. ఎవరికీ డబ్బులు రాలేదు. ప్రాజెక్టు ప్రారంభ గడువు దగ్గర పడుతుండడంతో నిర్వాసితుల్లో ఆందోళన పెరుగుతోంది. పైగా రెండు గ్రామాలకు ఇచ్చి మిగతా వారికి తర్వాత అనే ప్రచారం జరుగుతుండడంతో మా పరిస్థితి ఏమిటనే సందిగ్ధంలో మిగతా గ్రామాల నిర్వాసితులు ఉన్నారు. అందరికీ న్యాయం జరిగేలా మంత్రి ఆదిమూలపు సురేష్ దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. నిర్వాసితులకు అన్ని రకాలుగా చెల్లింపులు పూర్తి చేశాకే ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమం పెట్టుకోవాలని నిర్వాసితుల పోరాట కమిటీ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

నిశ్చితార్థానికి వెళ్లి వస్తుండగా..

- బైక్‌ను లారీ ఢీకొనడంతో ముగ్గురు యువకులు మృతి

ప్రజాశక్తి- తర్లుపాడు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో ముగ్గురు యువకులు మృతి చెందారు. ఈ ఘటన మార్కాపురం- కనిగిరి జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. మృతుని బంధువులు, స్థానికుల వివరాల మేరకు.. కొనకనమిట్ల మండలం అంబాపురం సలకనూతల గ్రామానికి చెందిన వినోద్ (20), జమ్ములముడి వీరేంద్ర (21), నాని (19) ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై మార్కాపురం మండలం రాజుపాలెం గ్రామంలోని తమ బంధువుల నిశ్చయ తాంబుల వేడుకకు హాజరయ్యారు.

తిరుగు ప్రయాణంలో ఒంగోలు వైపు నుంచి వస్తున్న ఇసుక లారీ మార్కాపురం - కనిగిరి జాతీయ రహదారిపై వీరి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మరణించారు. మృతుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని శనివారం ఉదయం ఆయా గ్రామాల ప్రజలు, మృతుల బంధువులు జాతీయ రహదారిపై బైఠాయించారు.ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం 1:40గంటల వరకు జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. వీరికి ప్రజాసంఘాలు, దళిత నాయకులు మద్దతు తెలిపారు. మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలతో మాట్లాడి, ధర్నాను విరమింపజేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

శాశ్వత ప్రాతిపదికన కంచె ఏర్పాటు!

- చిరుత దాడులు జరగకుండా చర్యలు : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

శ్రీవారి యాత్రికులపై చిరుతపులులు దాడులు చేయకుండా తిరుమల నడకమార్గంలో శాశ్వత ప్రాతిపదికన కంచె ఏర్పాటు చేసే దిశగా టిటిడి, అటవీ శాఖ ఆలోచన చేస్తోందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తిరుపతిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల చిరుత దాడిలో మృతిచెందిన చిన్నారి లక్షిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియో అందించామన్నారు. ఈ ఘటన చాలా బాధాకరమని, ఇప్పటివరకూ శేషాచలం అడవిలో దొరికిన రెండు చిరుతలను తిరుపతి ఎస్‌వి జూపార్కులో ఉంచామని తెలిపారు. ప్రభుత్వం తరుపున పూర్తిస్థాయిలో టిటిడికి సహకరిస్తామన్నారు. టిటిడి నివేదిక వచ్చిన తరువాత తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు.

విద్యుదుత్పత్తిలో జెన్‌కో రికార్డు

- గతేడాది కంటే 2,886.791 ఎంయులు అధికం
- సిబ్బందికి ఎమ్‌డి చక్రధర్‌బాబు అభినందనలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ విద్యుదుత్పాదక సంస్థ (ఎపిజెన్‌కో) విద్యుదుత్పత్తిలో రికార్డులు సృష్టించిందని జెన్‌కో వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగున్నర నెలల్లో థర్మల్ యూనిట్లు అద్భుత పనితీరు ప్రదర్శించాయని శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 18వ తేదీ అర్ధరాత్రి వరకూ థర్మల్ విద్యుత్ 10,108.196 మిలియన్ యూనిట్ల (ఎంయు) ఉత్పత్తి జరిగిందని తెలిపింది. ఈ ఏడాది ఇదే కాలంలో 12,994.987 ఎంయుల ఉత్పత్తి జరిగిందని పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నాలుగున్నర నెలల కాలంలో 2,886.791 ఎంయుల ఉత్పత్తి అధికంగా జరిగిందని వివరించింది. విద్యుత్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో రాష్ట్ర అవసరాలకు అవసరమైన 45 నుంచి 50 శాతం విద్యుత్‌ను జెన్‌కో అందిస్తోందని పేర్కొంది. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్‌ఎఫ్) కూడా పెరిగిందని తెలిపింది. జెన్‌కో అనుబంధ సంస్థ ఎపిపిడిసిఎల్ ప్లాంట్లు గతేడాది ఆగస్టు 18 వరకు 51.48 శాతం పిఎల్‌ఎఫ్ సాధించాయని, ఈ సంవత్సరం ఇదే కాలంలో 66.61 శాతానికి పెరిగినట్లు వివరించింది. రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్‌టిపిపి) 64.10 నుంచి 72.43 శాతానికి, నార్ల తాతారావు, థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టిటిపిఎస్) 73.59 నుంచి 78.38 శాతానికి చేరిందని పేర్కొంది. థర్మల్ యూనిట్లలో విద్యుదుత్పత్తి పెంచడానికి సిబ్బంది, అధికారులు కృషి చేస్తున్నారని జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో శరవేగంగా అభివృద్ధి చెందుతూ, సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుంటూ మరింత అంకిత భావంతో పనిచేస్తూ జెన్‌కోను అన్ని విధాలా దేశంలోనే అగ్రగామిగా నిలపాలని సూచించారు. రాష్ట్రానికి ఎక్కువ పరిమాణంలో బొగ్గు కేటాయించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడి ఒప్పించారని తెలిపారు. అందువల్లే అంతరాయం లేకుండా ఉత్పత్తి చేయగలిగామని పేర్కొన్నారు.

ఫ్యాప్టో నిరసనలు విజయవంతం

- సంఘం ఛైర్మన్ ఎన్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో అసంబద్ధాలను తొలగించాలని, ఉజీతాలు చెల్లించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యాన 26 జిల్లాల డిఇఒ కార్యాలయాల ఎదుట జరిగిన నిరసన ప్రదర్శనలు విజయవంతమయ్యాయని ఆ సంఘం ఛైర్మన్ ఎన్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ సిహెచ్ మంజుల తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు జరిగి మూడు నెలలవుతున్నా రాష్ట్రంలోని 30 వేల మంది ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు జీతాలు చెల్లించలేదని పేర్కొన్నారు.

రేషనలైజేషన్ జరిగి రెండు నెలలు కాకముందే వర్క్ అడ్జస్ట్‌మెంట్‌తో విద్యాశాఖలో గందరగోళ పరిస్థితి నెలకొన్న జిఒ 117ను రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని నిరసనలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 23న విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట 12 గంటల ధర్నా చేపడతామని హెచ్చరించారు. శనివారం జరిగిన నిరసన ప్రదర్శనలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జి హృదయరాజు, తిమ్మన్న, ఓంకార్ యాదవ్, ప్రకాష్ కర్నూలులో, నరహరి, సాయి శ్రీనివాస్, మనోజ్ ఏలూరులో, నెల్లూరులో చిరంజీవి, రమణయ్య, వైజాగ్‌లో చందోలు వెంకటేశ్వరరావు, శ్రీకాకుళంలో భానుమూర్తి, కృష్ణా జిల్లాలో బి శ్రీనివాసరావు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారని వెల్లడించారు.

రహదారుల మరమ్మత్తులపై ఎట్టకేలకు దృష్టి

- బిటి రోడ్ల అభివృద్ధికి రూ.313.41 కోట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వాన్నంగా మారాయన్న విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం ఎట్టకేలకు వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పలు జిల్లాలో బిటి రోడ్ల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.313.41 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం జిఒ 496ను విడుదల చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలో ఇప్పటికే ఉన్న బిటి రోడ్ల అప్‌గ్రేడేషన్, సెమీ యాన్యుటీ మోడ్ కింద ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాలు (ప్రస్తుతం 10 జిల్లాలు) రహదారులను అభివృద్ధి చేయనున్నారు. అత్యాధునిక ఫుల్ డెప్త్ రిక్లమేషన్ (ఎఫ్‌డిఆర్) సాంకేతికతను వినియోగించనున్నట్లు జిఒలో పేర్కొన్నారు.

సుజల ప్రవంతి లేకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి ఎలా?

- సిపిఐ బస్సు యాత్రలో వక్తలు

ప్రజాశక్తి - అనకాపల్లి

సదస్సులో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వేదికపై బండారు, గంగారావు తదితరులు

ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి సాధించకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగదని పలువురు వక్తలు అన్నారు. 'రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి' పేరిట సిపిఐ ఆధ్వర్యంలో విశాఖ నుంచి తిరుపతి వరకూ తలపెట్టిన బస్సు యాత్ర శనివారం అనకాపల్లికి చేరుకుంది. సుంకరమెట్ట జంక్షన్ వద్ద ఈ యాత్రకు ఘన స్వాగతం లభించింది. ఆ పార్టీ కార్యకర్తలు అక్కడి నుంచి బైకు ర్యాలీగా బస్సు యాత్ర వెంబడి పాలూరి చిదంబరం హాలు వరకూ వచ్చారు. అక్కడ ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి ప్రాజెక్టు సాధన కోసం నిర్వహించిన సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడారు. దేశాన్ని మోడీ, రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. గట్టిగా ప్రశ్నించిన వారిని మోడీ సిబిఐతో, జగన్ పోలీసులతో భయపెడుతూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి పూర్తయితే ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల జనాభాకు తాగునీరు, విశాఖ పారిశ్రామికవాడకు తగినంత నీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ మూలనపడ్డాయని విమర్శించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ టిడిపి హయాంలో 71 శాతం పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో ఈ ప్రాజెక్టును సర్వనాశనం చేశారని విమర్శించారు. సిపిఎం జివిఎంసి కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ మూడేళ్లలో పూర్తికావాల్సిన ప్రాజెక్టు 15 సంవత్సరాలవుతున్నా సరైన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో ముందుకు సాగడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగినన్ని నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు జెవి.సత్యనారాయణమూర్తి, ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు పాల్గొన్నారు.

ఆఫీస్‌కు రాకుంటే ఇంటికే..!

- ఉద్యోగులకు మెటా హెచ్చరిక

న్యూఢిల్లీ : ఉద్యోగులు తప్పకుండా కార్యాలయాలకు రావాల్సిందేనని మెటా తమ సిబ్బందికి స్పష్టం చేసింది. వారానికి కనీసం మూడు రోజులు అయినా ఆఫీసులకు రావాలని.. లేకపోతే ఉద్యోగం వదిలి ఇంటికి వెళ్లిపోవచ్చని హెచ్చరించింది. సెప్టెంబర్ 5 నుంచి ఈ నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు ఉద్యోగులకు జారీ చేసిన నోటిసులో స్పష్టం చేసిందని రిపోర్ట్‌లు వస్తోన్నాయి. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థల మాతృసంస్థ అయినా మెటా తమ ఉద్యోగులు ఆఫీసుకు వచ్చే హాజరు శాతాన్ని పరిశీలించాలని మేనేజర్లకు సూచించింది. ఆఫీసులకు రావడం ద్వారానే ఉద్యోగుల మధ్య బంధాలు బలోపేతం కావడంతో పాటుగా.. టీమ్ వర్క్‌కు ఈ నిర్ణయం దోహదపడుతుందని మెటా నోటీసులో పేర్కొంది. కాగా.. ఈ నిర్ణయం నుంచి కొద్ది మంది రిమోట్ ఉద్యోగులకు మినహాయింపునిచ్చినట్లు సమాచారం. కరోనా కాలంలో అనేక ఐటి కంపెనీలు తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేసే సౌలభ్యాన్ని కల్పించిన విషయం తెలిసిందే. కరోనా ముగిసినప్పటికీ ఇప్పటికీ అనేక మంది ఉద్యోగులు ఇంటి నుంచే పనికి ఆసక్తి చూపుతున్నారు. ఆఫీసులకు రావడానికి అనాసక్తి చూపుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పలు ఐటి కంపెనీలు ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆఫీసులకు తప్పనిసరిగా రావాల్సిందేనని ఆదేశాలు జారీ చేశాయి. మరికొన్ని కంపెనీలు వారంలో కొన్ని రోజులు ఇళ్లు, కొన్ని రోజులు ఆఫీసుకు రావాలని హైబ్రిడ్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. కాగా.. ఇంటి వద్ద నుంచి పెద్ద ఫలితాలు రావడం లేదని ఐటి కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక్కో కంపెనీ వరుసగా కార్యాలయాలకు రావాల్సిందేనని ఆదేశాలు జారీ చేస్తున్నాయి. లేనిచో ఉద్యోగాలు ఊడుతాయని బెదిరిస్తున్నాయి.

టాటాకు ఉద్యోగ రత్న అవార్డ్

ముంబయి : దిగ్గజ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్ అధిపతి రతన్ టాటాను మహారాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించింది. శనివారం రతన్ టాటా నివాసంలో జరిగిన కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ తదితరులు పాల్గొని.. రతన్ టాటాకు అవార్డ్‌ను ప్రదానం చేశారు. రతన్ టాటా, టాటా గ్రూప్స్ దేశానికి ఎనలేని సేవలందించాయని షిండే పేర్కొన్నారు.

50 కోట్ల మార్క్‌కు జన్ ధన్ ఖాతాలు

న్యూఢిల్లీ : తొమ్మిదేళ్ల క్రితం ప్రారంభించిన జన్ ధన్ యోజన బ్యాంక్ ఖాతాలు 50 కోట్ల మార్క్‌కు చేరాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో 67 శాతం పైగా ఖాతాలు గ్రామీణ ప్రాంతాల నుంచి నమోదయ్యాయని పేర్కొంది. వీటిలో మొత్తంగా రూ.2.03 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయని తెలిపింది. ఈ ఖాతాలు కలిగిన వారికి దాదాపుగా 34 కోట్ల రూపే కార్డులను జారీ చేసినట్లు పేర్కొంది. ఆయా ఖాతాల్లో సగటు నిల్వ రూ.4,076గా ఉందని.. వీరిలో 5.5 కోట్ల మంది ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి)ని పొందుతున్నారని వెల్లడించింది.

బఠిండాలో వరదనీటిలో మునిగిన వాహనాలు

హర్యానాలో భారీ వర్షాలు

గురుగ్రామ్ : హర్యానాలోని గురుగ్రామ్‌లో శనివారం ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో వరద నీటితో జనం అవస్థలు పడ్డారు. రోడ్లు జలయమం కావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఢిల్లీ - గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేతో సహ ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులనెదుర్కొన్నారు. ప్రజా రవాణాకు ఆటంకాలేర్పడ్డాయి. ఈ నేపథంలో హర్యానాలోని హిసార్, సిర్సా, ఫతేహాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

Sri Chaitanya IAS Academy
Shaping India's Next Generation Leaders

ఎపిపిఎస్‌సి గ్రూప్-1లో శ్రీచైతన్య విజయభేరి

హైదరాబాద్ : ఎపిపిఎస్‌సి ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో శ్రీచైతన్య ఐఎఎస్ అకాడమి విద్యార్థులు విజయభేరి మోగించారని ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. స్టేట్ 1వ ర్యాంక్‌తో పాటు మంచి సెలక్షన్స్ సాధించి సంస్థ ఔన్నత్యాన్ని మరోమారు సాటారని పేర్కొంది. గతంలో శ్రీచైతన్య ఐఎఎస్ అకాడమిలో ఇంటర్, డిగ్రీలలో ఇంటిగ్రేటెడ్ కోర్స్ చదివిన భానుశ్రీ లక్ష్మీ గ్రూప్-1 తొలి ర్యాంక్ కైవసం చేసుకుని డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారని వెల్లడించింది. మరో అభ్యర్థి బోడెల్ సుజిత అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా, ఆర్‌టిఒగా గోపి శెట్టి మనోహార్, ఎంపిడిఒలుగా వెల్లపనేని జ్యోతి, శ్రీసాయి హర్ష, మున్సిపల్ కమిషనర్‌గా బి రమ్య కీర్తన సెలక్షన్స్ సాధించారని తెలిపింది. శ్రీచైతన్య ఐఎఎస్ అకాడమిలో ఇంటర్, డిగ్రీలలో ఇంటిగ్రేటెడ్ కోర్స్ చదివిన విద్యార్థులు గ్రూప్-1లోనూ టాపర్స్‌గా నిలిచి.. వివిధ సర్వీసులకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. విజేతలకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

ఆస్తి కోసం దాడి

- కర్నూలు నుండి 15 మంది వచ్చి దౌర్జన్యం
- స్థానికులు తిరగబడడంతో 14 మంది పరారు
- పట్టుబడిన వ్యక్తికి దేహశుద్ధి - పోలీసులకు అప్పగింత

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

బలవంతంగా ఆస్తి రాయించేందుకు శనివారం ఓ కుటుంబంపై దాడి చేసి, డాక్యుమెంట్లపై సంతకాలు చేయించే ప్రయత్నం బెడిసికొట్టింది. మూకుమ్మడిగా ఇంట్లోకి వచ్చిన మూకను చూసి మహిళలు కేకలు వేయడంతో స్థానికులు స్పందించారు. దీంతో దుండగులు ఉడాయించారు. పారిపోయే ప్రయత్నంలో చిక్కిన ఓ వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. గుంటూరు జిల్లా తెనాలి గంగానమ్మపేటకు చెందిన కొక్కెర తిరుపాల్, వెంకటేశ్వరమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారికి తాతల నుంచి వీలునామా అధారంగా రూ.10 కోట్లకుపైగా ఆస్తి సమకూరింది. దీనిపై కన్నేసిన సమీప బంధువులు దొంగ వీలునామా సృష్టించి కాజేసే యత్నం చేశారు. దీంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శనివారం దాదాపు 15 మంది దుండగులు పట్టపగలే ఇంట్లోకి చొరబడి, వారు తెచ్చిన డాక్యుమెంట్లపై సంతకాలు, వేలిముద్రలు వేయాలని బలవంతం చేశారు. సంతకాలు చేసేందుకు నిరాకరించడంతో వెంకటేశ్వరమ్మ, ఆమె ఇరువురు కుమారులపై దాడి చేశారు. దీంతో వారు పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు పెద్ద సంఖ్యలో రావడంతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించేశారు. పారిపోయే క్రమంలో వారిలో ఓ యువకుడు స్థానికులకు పట్టుబడ్డాడు. దీంతో వారు అతనికి దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారంతా కర్నూలు ప్రాంతం నుంచి వచ్చారని, కోర్టులో కేసు నడుస్తున్న క్రమంలో ప్రతివాదులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని బాధితులు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టారు.

లక్షపైగా మహీంద్రా కార్ల రీకాల్

- వైరింగ్‌లో సమస్యలు..

న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) విక్రయిస్తోన్న ఎక్స్‌యువి 700 మోడల్‌లోని ఒక లక్ష యూనిట్ల పైగా రీకాల్ చేస్తోన్నట్లు వెల్లడించింది. వాహనాల్లో వైరింగ్ విషయంలో లోపాలు గుర్తించామని ఆ కంపెనీ తెలిపింది. 2021 జూన్ 8 నుంచి 2023 జూన్ 28 మధ్య తయారైన 1,08,306 యూనిట్ల కార్లలోని ఇంజన్ బేలో వైరింగ్ లూమ్ రూటింగ్‌లో లోపాలు తలెత్తే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. వాటిలో తగు మార్పులు చేసి వినియోగదారులకు తిరిగి అప్పగించనున్నట్లు ఆ సంస్థ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. అదే విధంగా ఎక్స్‌యువి 400కు సంబంధించి 2023 ఫిబ్రవరి 16 నుంచి 2023 జూన్ 5 మధ్య తయారైన 3,560 యూనిట్లను రీకాల్ చేస్తోన్నట్లు పేర్కొంది. ఎక్స్‌యువి 400 వాహనాల్లో బ్రేక్ పొటెన్షియోమీటర్‌లో స్ప్రింగ్ రిటర్న్ యాక్షన్‌లో లోపాలు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ఈ కార్లు కొనుగోలు చేసిన వినియోగదారులకు ఎలాంటి చార్జీలు లేకుండానే స్వచ్ఛందంగానే మరమ్మతులు చేసి ఇస్తామని పేర్కొంది.

ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకం

న్యూఢిల్లీ : ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. పెంచిన ఎగుమతి సుంకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇది 2023 డిసెంబర్ 31 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించింది. ఇటీవలి కాలంలో దేశంలో టమాట, ఇతర అహారోత్పత్తుల ధరలు అనుహ్యంగా పెరుగుతూ వస్తోన్నాయి. ఉల్లి ధర కూడా భారీగా పెరుగొచ్చని ఆగస్ట్ తొలి వారంలో క్రిసిల్ ఇచ్చిన రిపోర్ట్‌తో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమయినట్లు తెలుస్తోంది. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని పెంచడం ద్వారా లభ్యతను మెరుపర్చడానికి ఈ చర్య తీసుకున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.

ఎస్‌బిఐ కార్డ్‌తోనూ యుపిఐ చెల్లింపులు..!

న్యూఢిల్లీ : నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)తో కలిసి ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్ నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. తమ వినియోగదారులు రూపే నెట్‌వర్క్ క్రెడిట్ కార్డులను యుపిఐ సేవలకు అనుసంధానం చేసుకోవచ్చని పేర్కొంది. ఇకపై స్కాన్ చేసి కొనుగోళ్లు చేసుకునే సౌలభ్యాన్ని కల్పిస్తోన్నట్లు వెల్లడించింది. ఇటీవలనే ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. ఉచితంగా ఈ సేవలను పొందొచ్చని పేర్కొంది.

kotak
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 27 బి కె సి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈ) ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీస్: కోటక్ ఇన్ఫినిటీ, బిల్డింగ్ నెం. 21, ఇన్ఫినిటీ పార్క్, జనరల్ ఏ.కే. వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబయి-400097
www.kotak.com
సవరణ
తేదీ: 19-08-2023న ప్రజాశక్తి, ఆంధ్ర ప్రదేశ్ ఎడిషన్‌లో ప్రచురితమైన బంగారు ఆభరణాల వేలం ప్రకటనలో తేదీ: 28-ఆగస్టు-2023న లేదా తరువాత, అని చదువుకోగలరు, ప్రకటనలోని మిగతా అంశాలలో ఎట్టి మార్పు లేదు.
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్,
ఫోన్: 9160017918

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
'e' Procurement Tender Notice No.: 33/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC Dt: 19.08.2023
Tender Notice No.: 33/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC Dt: 19.08.2023
Number of works : 02, Value of works : Rs. 127.32 Lakhs
Tender Opening Dt : 19.08.2023, Closing Date : 28.08.2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No.: 9912349454. For Commissioner

సంపాదకీయం

ముందడుగు

'స్త్రీకి కూడా శరీరం వుంది, దానికి వ్యాయామం ఇవ్వాలి. ఆమెకి మెదడు వుంది, దానికి జ్ఞానం ఇవ్వాలి...' అనే సంగతి గుర్తించని ఈ దేశానికి, నేను రాసే ఈ సంగతులు అర్థమవుతాయా? అంటాడు చలం. నాగరికత హెచ్చినకొద్దీ... పనులు, ధ్యాసలు, ఆశలు ఎక్కువైన కొద్దీ... మనుషుల్ని మనుషులుగా గుర్తించడం తగ్గిపోయింది. నాటి నుంచి నేటి వరకూ స్త్రీకి ఒక వ్యక్తిత్వాన్నివ్వలేదు మన సమాజం. పురాణాలు, ధర్మశాస్త్రాలు, మనుస్మృతి, ఇతర మత గ్రంథాలన్నీ పురుషుల కోసం రాసినవే. వాటిలో వాడిన భాష కూడా చాలావరకూ ఈ ధోరణిని ప్రతిబింబించేలాగే వుంటుంది. ప్రతి వ్యక్తీ లేచినప్పటి నుంచి ఏదోక సందర్భంలో ఊతపదాలు, మూస పదాలు, మోటుహాస్యంతో కూడిన పదాలను అలవోకగా వాడుతూ వుంటారు. ఈ పదాలలో చాలావరకూ స్త్రీలను కించపరిచేవే ఎక్కువగా వుంటాయి. ఆధునిక యుగంలోనూ ఈ తరహా మూస పదాలు, బూతుపదాలు సాధారణ పదాలుగానే చలమణీ అవుతున్నాయి. స్త్రీల దుస్థితిని ప్రతిబింబింపజేస్తూ... 'దొడ్లో గేదె వుంది, ఇంట్లో నేనున్నాను ఇంటిల్లిపాదికీ' ఆ పాత్ర చేతనే పలికిస్తాడు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి తన 'అరికాళ్ల కింద మంటలు' కథలో. ఎస్సీ, ఎస్టీ మహిళల్లో అయితే... ఇదింకా ఎక్కువగా వుంటుంది. అగ్రవర్ణ మహిళలు కూడా వీరిపై మూస పదాలను ఎక్కువగానే ప్రయోగిస్తుంటారు. 'అగ్రవర్ణ స్త్రీలే... మా దళిత స్త్రీలకు మా మగోళ్ల కంటే, పెద్ద మగోళ్లు' అంటారు రచయిత్రి ఎంఎం వినోదిని. స్త్రీల వ్యక్తిత్వాన్ని, అస్తిత్వాన్ని ఈ ఆధునిక యుగంలోనూ రంపపుకోతకు గురిచేస్తున్నది ఈ మూస పదాల బూతుపురాణం.

స్త్రీల పట్ల వాడకూడని పదాలు, కించపరిచే మాటలు ఇకపై చెల్లవంటూ... కోర్టుల్లో కేసుల విచారణలోనూ, తీర్పుల్లోనూ మహిళల పట్ల లింగవివక్ష లేకుండా చూసే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలకమైన ముందడుగు వేసింది. 'వేశ్య, పతిత, ఎఫైర్, హౌస్‌వైఫ్, ట్రాన్స్‌సెక్సువల్, వ్యభిచారం వంటి 40 పదాలను తొలగిస్తూ కొత్త హ్యాండ్‌బుక్‌ను విడుదల చేసింది. ఇకపై తీర్పుల్లో మహిళల పట్ల సున్నితమైన పదజాలాన్ని మాత్రమే వాడాలని ఆదేశించింది. 'కోర్టు తీర్పుల్లో మహిళలపై వివక్ష చూపే విధంగా ఉపయోగించే పదాలు సరైనవి కావు. అయితే, గత తీర్పులను విమర్శించడం ఈ పుస్తకం ఉద్దేశం కాదు. మూస పదాలు ఎలా ఆచరణలో వున్నాయో చెప్పేందుకే' అని చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. తీర్పుల్లో వాడే కొన్ని పదాలు లింగ వివక్షకు దారితీస్తున్నాయి. వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగిస్తున్నాయి. ఈ మూస పదాల వల్ల తెలియకుండానే స్త్రీలకు అన్యాయం జరుగుతోందని తాజా తీర్పులో వెల్లడించారు. 'నేను రాసే ఈ సంగతులు అర్థమవుతాయా?' అని 98 ఏళ్ల క్రితం చలం అన్న మాటలు... గుర్తుకొస్తాయి. అంతేకాదు, ఊతపదాల పేరుతో సమాజంలోని అన్నిరంగాల్లోనూ నిరాఘాటంగా చెలామణి అవుతోన్న పురుషాధిక్య భావజాలానికి ఈ తీర్పు ఓ హెచ్చరిక. 'స్త్రీల కన్నీటి కథలకు కారణాలు తెలుసు. వారి తరపున వకాల్తాకే నిర్ణయించుకున్నా. స్త్రీలు మేలుకోవాలి, ఎదిరించాలి, తిరగబడాలి' అంటాడు గురజాడ.

కుటుంబంలోనైనా, సమాజంలోనైనా స్త్రీని గౌరవించలేని ఏ వ్యవస్థ అయినా అమానవీయమైనదే. సమాజ వికాసంలో పురుషునికన్నా... ముఖ్యమైన పాత్ర పోషించిన స్త్రీని, నవ నాగరికత పేరిట, కార్పొరేట్ విష సంస్కృతి ముసుగులో, సాంప్రదాయం పేరుతో ఛాందస మత మౌఢ్య సంస్కృతిలో బందీగా మార్చేశారు. మూసపదాలు, ఊతపదాలతో గాయపరుస్తున్నారు. ఈ విష సంస్కృతి నుంచి బయటపడేందుకు, సాంప్రదాయ సంకెళ్లు తెంచుకునేందుకు ఈ తాజా తీర్పు తొలి అడుగు కావాలి. చీకటిని తిట్టుకుంటూ కూర్చునేకంటే, చిరుదీపమొకటి వెలిగించాలి. అది ఇల్లైనా, సమాజమైనా... మనిషిని మనిషిగా గౌరవించాలి. పిలుపు పేరుతోనో, మాటల పేరుతోనో పురుషస్వామ్య అణచివేతల రంపపుకోతలు పూర్తిగా అంతమయ్యే రోజొకటి రావాలి. చట్టాల్లోనే కాదు... మనుషుల భావనల్లోనూ, సమాజంలోని భావజాలంలోనూ మార్పు రావాలి. స్త్రీ పురుష అసమానతలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలి. చైతన్యం... స్వేదంతో తడవాలి, రక్తంలో మరగాలి. ఈ వ్యవస్థను మరమ్మతు చేయాలి.

మహనీయుల మాట

ప్రజా చైతన్యం ద్వారానే ప్రజాస్వామ్యం బలపడుతుంది.

- యన్.యఫ్.యస్. గ్రుండ్‌విగ్, ఫోక్ స్కూల్ రూపకర్త, డెన్మార్క్.

అభూసుపాలైన అంతర్జాతీయ అభాండం

ప్రస్తుతం

మీడియాలో, సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు, విమర్శలు చేసేవారిపై నరేంద్రమోడీ ప్రభుత్వ దాడులు, నిర్బంధాలు కొత్త కాదు గాని ఇటీవలి కాలంలో అందుకోసం అనుసరిస్తున్న పద్ధతులే మరీ ఘోరంగా తయారైనాయి. దేశభక్తి తమ స్వంతమైనట్టు మిగిలినవారంతా దేశ ద్రోహులైనట్టు చిత్రిస్తూ అబద్ధాలు ప్రచారం చేయడం ఒక వ్యూహంగా మారింది. ఇటీవలి రోజులలో న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై దారుణ దుష్ప్రచారం అందులో తాజా అధ్యాయం. ఈ దాడిలో అంతర్జాతీయ మీడియా కూడా భాగస్వామి కావడం చూస్తే కుట్రలు ఎంత పకడ్బందీగా నడుస్తాయో అర్థమవుతుంది. ఈ మాయాజాలం లోకి నెమ్మదిగా సిపిఎం నేతలనూ, తర్వాత కాంగ్రెస్‌నూ కూడా కలుపుతూ కేంద్ర మంత్రులే రభస చేయడం, మీడియా దానికి విపరీత ప్రచారం ఇవ్వడం, రాజ్యసభలో హక్కుల నోటీసు ఇచ్చాక చప్పున సర్దుకోవడం గమనించవచ్చు. అయినా వివిధ మీడియాలలో సంఘపరివార్‌కూ సామ్రాజ్యవాదానికి అనుకూలమైన వేదికలలో వాటిని అటూ ఇటూ తిప్పి తిప్పి చూపెడుతూ కొత్త విషయంలా ప్రచారం నడిపిస్తున్నారు. అందుకు దీనిపై నిజానిజాలు చెప్పుకోవలసిన అవసరమేర్పడుతున్నది. ఇంతా చేస్తే వడ్లగింజల్లో బియ్యం గింజలా అందులో వున్నది అచ్చంగా అదే కథ. ఎన్నిసార్లు రాసినా ఎంత చెప్పినా అదే రొద. 2021లో ఇదే న్యూస్‌క్లిక్ ఆఫీసుపై దాడి చేసి దిగ్బంధనంతో సిబ్బందిని నిర్బంధం చేసి ఏదో కనిపెట్టినట్టు కథలు వదిలారు. అయితే తర్వాత ఢిల్లీ హైకోర్టు వాటిని నిలిపేసింది. మళ్లీ ఇప్పుడు దేశమంతా మణిపూర్ విషయమై ఆందోళన చెందుతున్నప్పుడు ఈ కథ పునఃప్రారంభమైంది. అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ ఏదో కథనం ప్రచురించడం ఇందుకు ఆధారమైంది. పోనీ ఆ కథలో అక్రమాలు లేదా చట్ట విరుద్ధమైన దేశ వ్యతిరేకమైన ఆరోపణల ఉదాహరణలు ఏమైనా పేర్కొన్నారా అంటే అదీ లేదు. న్యూస్‌క్లిక్ యజమాని, ప్రధాన సంపాదకుడూ అయిన ప్రజావైజ్ఞానిక మేధావి ప్రబీర్ పురకాయస్థకు అమెరికాలో సంపన్నుడైన నవెల్లి రాయ్ సింగంకు మధ్య సంబంధాలున్నాయనే ఆరోపణపైనే ఆ కథనం నడిచింది. వారిద్దరూ మాట్లాడుకున్న వాట్సప్ చాట్లు ఉదహరించబడ్డాయి. అదే సింగంతో పీపుల్స్ డెమోక్రసీ సంపాదకుడైన ప్రకాశ్ కరత్ సందేశాలుండటం అపరాధమైనట్టు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం సాగింది. దీన్ని న్యూస్‌క్లిక్, ప్రబీర్, ప్రకాశ్ కరత్, సిపిఎం కూడా ఖండించినా పార్లమెంటులో కూడా ఇదే కథ ఆధారంగా ఆరోపణలు చేసి నాలుక కర్చుకున్నారు. ప్రజానుకూల ప్రత్యామ్నాయ కథనాలతో పరిశోధనాత్మక సమాచారంతో న్యూస్‌క్లిక్ సుపరిచితం.

తెలకపల్లి రవి

జాతీయంగా, అంతర్జాతీయంగా దుర్మార్గ రాజకీయాలనూ దుష్ట తంత్రాలను నిక్కచ్చిగా ఎదుర్కొనే వారిపై పాలకుల దాడి కొత్త కాదు. వైర్, న్యూస్‌క్లిక్ వంటివి అందుకు పదునైన ఆయుధాలుగా వున్నాయి గనకే ఈ దాడి సాగదీస్తున్నారు. తీస్తా సెతల్వాద్‌నూ అలాగే వేటాడటం చూస్తున్నాం. ఆమెతో పాటు గౌతమ్ నౌలఖా వంటివారి వివిధ సేవలకు ఈ ఖాతాల నుంచి మొత్తాలు జమపడితే అందులో ఏదో అక్రమం జరిగినట్టు చూపేందుకు అవస్థలు పడుతున్నారు. దేశ సంపదనూ విశాఖ ఉక్కు వంటి మహాసంస్థలనే అదానీలకు అప్పగిస్తూ వారిపై ప్రపంచ స్థాయిలో వచ్చిన తీవ్రారోపణలను, కుంభకోణాలను కప్పిపుచ్చుతున్న మోడీ సర్కారు... ప్రజల కోసం పోరాడే ప్రజాస్వామిక వాదులపైన సంస్థలపైన అభాండాలు వేస్తూ అణచివేయాలనుకోవడం హాస్యాస్పదం.

అంతా చట్టబద్ధమే

ఇంతకూ న్యూయార్క్ టైమ్స్ రాసిందేమిటి? నో కోల్డ్‌వార్ (ప్రచ్ఛన్న యుద్ధం వద్దు) గ్రూప్ లండన్‌లో చేసిన ప్రదర్శనతో ఈ కథనం మొదలవుతుంది. అమెరికా పౌరుడైన నవెల్లి రాయ్ సింగం మానవ హక్కుల ఉద్యమాలకు, వామపక్ష పోరాటాలకు సహాయం చేస్తుంటాడని పేర్కొంది. ఈయన తండ్రి కూడా ప్రొఫెసర్‌గా వుంటూ ప్రజాస్వామిక వాదులకు సహాయం చేసేవాడు. ఈయన భార్య ఇవెన్ కోడ్‌పింక్ పేరిట సామాజిక శక్తులకు సహాయపడుతుంటారు. ఆఫ్రికాలోనూ బ్రెజిల్, ఇండియాలలోనూ ఉద్యమాలకూ వార్తాసంస్థలకు ఈయన తోడ్పడుతుంటారని టైమ్స్ రాసింది. ఈ విరాళాలు ఇవ్వడం అమెరికా చట్టాల ప్రకారం తప్పు కాదని కూడా ఆ కథనంలోనే వుంది. సింగం షాంఘైలో కార్యాలయం కలిగివున్నారని, ఆ భవనంలోనే చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రచార విభాగం కూడా వుందని తెల్పింది. చైనాలోనూ విదేశాలలోనూ ఆయన మీడియా వ్యాపారంలో వున్నాడని చెబుతూనే ఇది చైనా కమ్యూనిస్టు పార్టీ చెప్పినట్టు నడుస్తున్నట్టు ఆరోపించింది. అందుకోసం ఎలాంటి నిర్దిష్టమైన ఆధారాలు చూపిందా అంటే లేదు. ఆయన మరో ఇద్దరు చైనా యూనివర్సిటీతో కలిసి వీడియోలు చేస్తుంటారని, వాటికి పెట్టుబడిలో కొంత భాగం చైనా పార్టీ సమకూరుస్తుందని మాత్రమే రాశారు. అంటే అది కూడా పూర్తిగా కాదు. ఈ సందర్భంగా జరిగిన ఒక వర్క్‌షాప్‌లో సింగం పాల్గొనడం కూడా తప్పు లాగా చూపింది. ఎన్నెన్నో పనులు ఔట్‌సోర్సింగ్‌కు, కాంట్రాక్టులకు ఇచ్చే ఈ కాలంలో ఒక యూనివర్సిటీ ఓ విదేశీ మీడియా సంస్థకు వీడియోల తయారీ ఇస్తే అది రాజకీయ సంబంధమై పోతుందా? కొంత పెట్టుబడి చైనా పార్టీ సమకూర్చిందని తాడూ బొంగరం లేని రాత రాస్తే విలువెంత? ఇక వారు చూపించే సందేశాలు కూడా వార్తా ప్రసారాలకు సంబంధించినవే. చైనాలో కరోనాను ఎదుర్కొన్న తీరు గురించి మూడు పరిశోధనాత్మక కథనాలు రాసే విషయమై ప్రబీర్ పురకాయస్థ, ప్రకాశ్ కరత్‌లతో సింగం సమాచారం పంచుకోవడమే పెద్ద ఆధారంగా ఆ పత్రిక కథనం ప్రచారంలో పెట్టింది. అవైనా ఎంత నిజమనేది చూడవలసిన విషయమే.

పరస్పర ఆధార ప్రహసనం

ఇంతకూ ఇక్కడో ట్విస్టు వుంది. న్యూయార్క్ టైమ్స్ రాసిన కథనాన్ని మన దేశంలో బడా మీడియా వాడుకుంటే ఆ పత్రిక మాత్రం మోడీ ప్రభుత్వం న్యూస్‌క్లిక్‌పై జరిపిన దాడిని, సోదాలను ఆధారాలుగా ప్రస్తావించింది. వాస్తవంగా రాసిన భాష ఇది..."భారతీయ అధికారులు పత్రికలపై దాడిలో భాగంగా సింగంతో ముడిపడిన ఒక వార్తాసంస్థపై దాడి చేశారు. దానికి చైనా ప్రభుత్వంతో సంబంధాలున్నాయని ఆరోపించారు గాని ఎలాంటి సాక్ష్యాధారాలు చూపలేక పోయారు". తాను మొదటిసారిగా ఈ కార్యకలాపాలకు చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలకు ఆధారాలు సంపాదించినట్టు న్యూయార్క్ టైమ్స్ చెప్పుకుంది. అయితే అవన్నీ తాడూ బొంగరం లేనివే. ఫాసిస్టు వ్యతిరేక, శాంతి, మానవ హక్కులు, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తాను సాయం చేస్తానని సింగం బహిరంగంగానే ప్రకటించుకున్నారు. అది కూడా అమెరికా చట్టం నిబంధనలకు లోబడి మాత్రమే. ఆ వివరాలు అందుబాటులోనే వున్నాయి. ఉదాహరణకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సోషలిజానికి మద్దతుగా వీడియోలు, పుస్తకాలు ప్రచురించే ట్రైకాంటినెంటల్ బాధ్యుడైన విజయప్రసాద్ భారీ సాఫ్ట్‌వేర్ కంపెనీ గల ఒక దాత సహకరిస్తుంటారని ట్విటర్‌లోనే పేర్కొన్నారు. కనుక ఇందులో రహస్యం గానీ, పరిశోధించి తేల్చింది గానీ ఏమీ లేదు. ఒక కార్పొరేట్ సంస్థగా సింగం నెట్‌వర్క్ న్యూస్‌క్లిక్‌కు తోడ్పాటు నివ్వడం కూడా చట్టబద్ధమే. తమకు ఏ దేశ ప్రభుత్వంతో గానీ, పార్టీతో గాని సంబంధం లేదని ఎవరి నిధులు తీసుకోవడం జరగలేదని అటు సింగం, ఇటు న్యూస్ క్లిక్ సంపాదకుడు ప్రబీర్ అధికారులకు స్పష్టంగా చెప్పేశారు. మా అభిప్రాయాలు పంచుకునే వారికి సహాయం చేసినా ఎక్కడా నేను వాటిని అదుపు చేయడం లేదని సింగం స్పష్టం చేశారు. 'నా వయసు, నాకున్న అవకాశాల దృష్ట్యా విస్తృతంగా సహాయపడాలని నిర్ణయించుకున్నాను' అని ప్రకటించారు. అందులో భాగంగానే తన కంపెనీ థాట్‌వర్క్స్‌ను కూడా అమ్మేశారు. ఆ పత్రాలు, లెక్కలు అన్నీ అందుబాటులోనే వున్నాయి. ఇక్కడ మీడియా వారు చేసిందల్లా అవేవో రహస్య విషయాలుగా చూపడమే. న్యూయార్క్ టైమ్స్ దృష్టిలో శాంతి, సోషలిజాల కోసం పని చేయడం సహకరించడం మహాపరాధం. ఉదాహరణకు చైనా కమ్యూనిస్టు పార్టీ శ్రామిక వర్గ విప్లవం ఇప్పటికీ ప్రపంచాన్ని ఉత్తేజపరుస్తూనే వుందని న్యూస్‌క్లిక్‌లో రాయడం కూడా చైనా అనుకూలత అట. మన దేశంలోనే గాక ప్రపంచ వ్యాపితంగా రష్యా, చైనా, వియత్నాం విప్లవాలను అభినందించడం మనకు తెలుసు. అలాగే కరోనాకు తొలుత గురైన దేశంగా చైనా ఎలా ఎదుర్కొన్నదనే విషయం చాలా పత్రికలు రాశాయి. చైనా నుంచే కరోనా వైరస్ వచ్చిందనే కట్టుకథలను ప్రపంచ ఆరోగ్య సంస్థ సాధికారికంగా ధ్రువీకరించలేదు (ఆ మాటకొస్తే ఢిల్లీలోని తబ్లీగే జమాయిత్‌లో ముస్లింలు కావాలని దీన్ని పెంచారని సాగిన కవ్వింపు ప్రచారాలను తర్వాత కాలంలో సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది.).

అబద్ధాలు అభాసుపాలు

అమెరికా మార్క్స్ కమ్యూనిస్టు వ్యతిరేకతతో వండి వార్చిన ఈ కథనమే పెద్ద సాకుగా తలపోశారు బిజెపి పాలకులు. అంతేగాని ఇక్కడ వారు పరిశోధనాత్మక జర్నలిజంతో కనిపెట్టింది శూన్యం. దుష్ప్రచారమే కనిపెట్టారు. బిజెపి ఎం.పి నిశికాంత్ దూబే, మంత్రులు అనురాగ్ ఠాగూర్, పీయూష్ గోయల్‌లు పార్లమెంటులోనూ బయటా కూడా తలా తోక లేని ఈ కథనం బట్టుకుని సిపిఎం పైన, కాంగ్రెస్ పైన విషం కక్కారు (ఒకప్పుడు తమ హయాంలో సిపిఎం ఏర్పడుతున్న దశలోనే చైనా అనుకూల ముద్ర వేసి వేల మందిని అరెస్టులు చేసిన కాంగ్రెస్‌కు కూడా అదే అనుభవంలోకి వచ్చి వుండాలి). ఈ దేశద్రోహ ప్రచారంపై పార్లమెంటులో తీవ్ర నిరసనతో పాటు సభా హక్కుల నోటీసు కూడా ఇచ్చాక పీయూష్ గోయల్ వంటివారు తోకముడిచారు. ప్రకాశ్ కరత్‌పై అభాండాలను సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. సభలో సభ్యుడు కాని వారిపై ఆరోపణలు చేయరాదనే ప్రాథమిక మర్యాదను, సంప్రదాయాన్ని కూడా బిజెపి మంట కలిపిందని పేర్కొంది. తన హిందూత్వ మతోన్మాద రాజకీయాలపై వామపక్షాలు గట్టిగా పోరాడుతున్నాయి గనకే ఈ విధమైన అసత్య ప్రచారాలకు దిగినట్టు స్పష్టం చేసింది. న్యూస్‌క్లిక్ తరపున ప్రబీర్ పురకాయస్త కూడా సూటిగా సమాధానమిచ్చారు. కొందరు రాజకీయ పాత్రధారులు, కొన్ని మీడియా సంస్థలు ఎలాంటి వాస్తవాలు, చట్టబద్ధత లేకుండా చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని తెలిపారు. తమ మలి విడత దుష్ప్రచారం తేలిపోవడంతో ఇప్పుడు మరోసారి ఇ.డి ని రంగంలోకి దించి ప్రబీర్ ఇంటిని స్వాధీనం చేసుకున్నట్టు వార్తలు వదులుతున్నారు. వాటిపై ఆ సంస్థ పోరాటం సాగిస్తున్నది కూడా. ఇందుకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిందేనని కోర్టు ఆదేశించినట్టు కూడా అదేపనిగా వార్తలు ఇస్తున్నారు. రాష్ట్ర పరిధిలో అవసరమైన ప్రశ్నలకు జవాబు చెప్పడానికి వారు ఎన్నడూ నిరాకరించింది లేదు. ఆ అవసరం అంతకన్నా వుండదు. ఎటొచ్చి జాతీయంగా, అంతర్జాతీయంగా దుర్మార్గ రాజకీయాలనూ దుష్ట తంత్రాలను నిక్కచ్చిగా ఎదుర్కొనే వారిపై పాలకుల దాడి కొత్త కాదు. వైర్, న్యూస్‌క్లిక్ వంటివి అందుకు పదునైన ఆయుధాలుగా వున్నాయి గనకే ఈ దాడి సాగదీస్తున్నారు. తీస్తా సెతల్వాద్‌నూ అలాగే వేటాడటం చూస్తున్నాం. ఆమెతో పాటు గౌతమ్ నౌలఖా వంటివారి వివిధ సేవలకు ఈ ఖాతాల నుంచి మొత్తాలు జమపడితే అందులో ఏదో అక్రమం జరిగినట్టు చూపేందుకు అవస్థలు పడుతున్నారు. దేశ సంపదనూ విశాఖ ఉక్కు వంటి మహాసంస్థలనే అదానీలకు అప్పగిస్తూ వారిపై ప్రపంచ స్థాయిలో వచ్చిన తీవ్రారోపణలను, కుంభకోణాలను కప్పిపుచ్చుతున్న మోడీ సర్కారు...ప్రజల కోసం పోరాడే ప్రజాస్వామిక వాదులపైన, సంస్థలపైన అభాండాలు వేస్తూ అణచివేయాలనుకోవడం హాస్యాస్పదం. పలు మీడియా సంస్థలూ మేధావులు న్యూస్‌క్లిక్‌పై దాడిని ఖండిస్తూ ముందుకు రావడం హర్షణీయం.

★

నైగర్‌లో మార్పుల పవనాలు

అంతర్జాతీయం

పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైగర్‌లో గత నెల 26న తిరుగుబాటు జరిగింది. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన మహమ్మద్ బెజూమ్‌ను ప్రెసిడెన్షియల్ గార్డులు అరెస్టు చేశారు. ప్రెసిడెన్షియల్ గార్డుల చర్యను సైన్యం వ్యతిరేకిస్తుందని పాశ్చాత్య మీడియా, తదితరులు ప్రచారం చేశారు. కానీ అలా జరగలేదు. 'రక్తపాతాన్ని నివారించడానికి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సైన్యం సిద్ధంగా ఉంది" అని జనరల్ అబ్దౌ సుదికోన్ ఇస్సా జులై 27న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రెసిడెన్షియల్ గార్డులకు, సైన్యానికి మధ్య ఘర్షణ జరుగుతుందని కలలుగన్న పశ్చిమ దేశాలకు ఈ ప్రకటన శరాఘాతంలా తగిలింది. సైన్యం మద్దతుతో, చియాని స్వయంగా బ్రిగేడియర్ జనరల్ అబ్దుర్ రహ్మాన్‌ను నూతన అధ్యక్షుడిగా ప్రకటించారు.

ప్రజాస్వామ్యానికి తిరుగుబాటు ఎదురుదెబ్బే అయినప్పటికీ, నయా వలసవాదం, పాశ్చాత్య శక్తులపై భారీ విమర్శలు కూడా వచ్చాయి. సామ్రాజ్యవాద శక్తులపైన, నయా వలసవాదం పైన కట్టలు తెంచుకున్న ప్రజాగ్రహం తిరుగుబాటుకు దారితీసిందనే కథనం వెలువడింది. 2020లో అదే ప్రాంతంలోని మాలిలో ప్రారంభమైన తిరుగుబాటు తర్వాత బుర్కినా ఫాసోలో, గినియాలో పునరావృతమైంది. ఇప్పుడు నైగర్‌లో కూడా.

వి.బి. పరమేశ్వరన్

సాహెల్ ప్రాంతంలోని ప్రముఖ దేశమైన నైగర్ ఒకప్పుడు ఫ్రెంచ్ కాలనీగా వుండేది. ఫ్రాన్స్ నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా, నైగర్ పాలకులు సంపూర్ణ సార్వభౌమాధికారాన్ని నిలుపుకోలేకపోయారు. అమెరికా, ఐరోపా సమాఖ్య మొదలైన మాజీ వలసవాద, పాశ్చాత్య శక్తులు తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి నైగర్ వంటి పూర్వ వలస కాలనీలను సమర్థవంతంగా ఉపయోగించుకోసాగాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఖనిజాలను తవ్వే బహుళజాతి గుత్తాధిపత్య సంస్థలు తమ దోపిడీని నిరాటంకంగా కొనసాగించాయి. నైగర్‌తో సహా అనేక దేశాల్లోని సహజ ఖనిజ సంపద సామ్రాజ్యవాద శక్తులను అక్కడ ఉండడానికి ప్రేరేపించింది. ఉదాహరణకు, నైగర్ అత్యధిక నాణ్యత గల యురేనియం నిక్షేపాలకు నిలయం. ఇక్కడ బంగారం, చమురు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచ యురేనియం ఉత్పత్తిలో ఐదు శాతం ఈ దేశం నుంచే వస్తోంది. నైగర్ నుండి పొందిన యురేనియం ఫ్రాన్స్‌కు ప్రధాన ఇంధన వనరుగా వుంది. మాజీ వలస రాజ్యాల శక్తిగా ఫ్రాన్స్ నైగర్‌ను దోపిడీ చేసేందుకు తెగబడింది. నాలుగు దశాబ్దాలలో కనీసం 50 సార్లు ఆఫ్రికాలో ఫ్రాన్స్ సైనిక జోక్యం చేసుకుంది.

తిరుగుబాటుకు ప్రజలు మద్దతు ఇవ్వరని ఫ్రాన్స్ భావించింది. కానీ కొత్త నాయకుడికి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుండటం మాక్రాన్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అంతేకాదు, పాశ్చాత్య శక్తుల జోక్యానికి వ్యతిరేకంగా అల్జీరియాతో సహా పలు దేశాలు బహిరంగంగా ముందుకు వచ్చాయి. పాశ్చాత్య శక్తుల పట్టు నుంచి నైగర్ జారిపోతోందని 'వాషింగ్టన్ పోస్ట్' అంచనా వేసింది.

వలస పాలన ముగిసినప్పటికీ, నైగర్‌లో ఇప్పటికీ ఫ్రెంచ్ దళాలు ఉన్నాయి. ఫ్రాన్స్ తన రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునేందుకు గాను సైనిక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి ఎన్నడూ వెనుకాడలేదు. ప్రధానంగా సహజ వనరులను దోపిడీ చేయడానికి సైనిక సామర్థ్యాన్ని ఉపయోగిస్తుంది. ఉదాహరణకు, ఫ్రెంచ్ యురేనియం మైనింగ్ కంపెనీ 'ఒరానో'ను రక్షించడానికి ఫ్రెంచ్ దళాలు ఇర్లిట్ నగరంలో ఉన్నాయి. ఫ్రెంచ్ దోపిడీకి మరొక రూపమే ఫ్రెంచ్-నైజీరియన్ జాయింట్ వెంచర్ సోమర్ కంపెనీ. ఫ్రాన్స్‌కు చెందిన ఆటమిక్ ఎనర్జీ కమిషన్, రెండు ఫ్రెంచ్ ప్రైవేట్ కంపెనీలకు సోమర్‌లో 85 శాతం వాటా ఉంది. నైగర్ ప్రభుత్వానికి 15 శాతం వాటా మాత్రమే ఉంది. ఐక్యరాజ్యసమితి మానవ అభివృద్ధి సూచీలో 189వ స్థానంలో ఉంది. ఇప్పటికీ 42 శాతం జనాభా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. అటువంటి బీద దేశంలో...మాజీ వలస రాజ్యాధిపతి ఈ విధమైన దోపిడీకి పాల్పడుతోంది.

ఇది ఒక్క నైగర్‌కే పరిమితం కాలేదు. గతంలో ఫ్రాన్స్ పాలనలో ఉన్న అనేక ఆఫ్రికన్ దేశాలన్నిటి పరిస్థితి ఇదే. అమెరికా మరోవైపు ఈ కొత్త వలసవాద ఆసక్తికి పూర్తి ప్రోత్సాహాన్ని ఇచ్చింది. నైగర్‌లో ఫ్రాన్స్ కంటే అమెరికా సైన్యమే ఎక్కువగా ఉంది. నైగర్‌లోని అగాడెజ్‌లో ప్రపంచంలోనే అతి పెద్ద డ్రోన్ సెంటర్లలో ఒకదాన్ని అమెరికా నిర్మించింది. దీంతో పాటు అమెరికాకు మూడు సైనిక స్థావరాలున్నాయి. ఫ్రాన్స్, యు.ఎస్, యూరోపియన్ యూనియన్, పశ్చిమ ఆఫ్రికా దేశాల ఆర్థిక సంఘం (ఇ.సి.ఒ.డబ్ల్యు.ఎ.ఎస్) వంటి సంస్థలు నైగర్ సార్వభౌమాధికారాన్ని తుంగలో తొక్కుతున్నాయి.

సహజంగానే, దీనికి వ్యతిరేకంగా ఆఫ్రికా అంతటా నిరసనలు జరిగాయి. ఫ్రెంచ్ కాలనీలుగా ఉన్న మాలి, గినియా, బుర్కినా ఫాసోలలో తిరుగుబాట్లు జరిగాయి. ఈ తిరుగుబాట్లన్నీ ఇప్పటికీ కొనసాగుతున్న ఫ్రాన్స్ ఆధిపత్యాన్ని కూలదోయడానికి చోటుచేసుకున్నవే.

ప్రపంచ రాజకీయాలపై అమెరికా పట్టు సడలుతోందనడానికి ఈ అధికార మార్పులు ఒక సంకేతం. ఆఫ్రికాలో చైనా, రష్యాల ప్రభావం పెరగడం దీనికి ఒక ముఖ్య కారణం. నైగర్‌లో తిరుగుబాటు జరిగిన వెంటనే, అమెరికా, ఫ్రాన్స్, యూరోపియన్ యూనియన్ దానిని ఖండించాయి. సైనిక పాలకుడ్ని ఆ పదవి నుంచి వైదొలగాలని ఆఫ్రికన్ యూనియన్ అల్టిమేటమ్ ఇచ్చింది. నైగర్‌లో పాశ్చాత్య శక్తులు జోక్యం చేసుకుంటాయని పుకార్లు వచ్చాయి. కానీ ఏమీ జరగలేదు. ఒక నెలలోగా తమ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని నైగర్ కొత్త పాలకులకు ఫ్రాన్స్ హుకుం జారీ చేసింది. ఫ్రాన్స్‌కు యురేనియం ఎగుమతిని నిలిపివేస్తున్నట్లు సైనిక ప్రభుత్వం ప్రకటించింది. నైగర్‌లో ఫ్రాన్స్ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. తిరుగుబాటుకు సైనిక మద్దతు ఉండదనే లెక్క తప్పు అని ఆదిలోని తేలింది. తిరుగుబాటుకు ప్రజలు మద్దతు ఇవ్వరని ఫ్రాన్స్ భావించింది. కానీ కొత్త నాయకుడికి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుండటం మాక్రాన్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అంతేకాదు, పాశ్చాత్య శక్తుల జోక్యానికి వ్యతిరేకంగా అల్జీరియాతో సహా పలు దేశాలు బహిరంగంగా ముందుకు వచ్చాయి. నైగర్ పాశ్చాత్య శక్తుల పట్టు నుంచి జారిపోతోందని 'వాషింగ్టన్ పోస్ట్' అంచనా వేసింది.

నైగర్‌లో తిరుగుబాటు జరిగిన మరుసటి రోజే సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో రష్యా-ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశం జరిగింది. 18 దేశాధినేతలతో సహా 46 ఆఫ్రికా దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రష్యాకు బకాయిపడిన 23 బిలియన్ డాలర్ల (2300 కోట్ల డాలర్ల)లో 90 శాతాన్ని ఆఫ్రికన్ దేశాలకు మాఫీ చేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించడం రష్యా-ఆఫ్రికా మధ్య బంధం బలోపేతం కావడానికి సంకేతం. మాలి, బుర్కినా ఫాసో సహా ఆరు దేశాలకు 50,000 టన్నుల ధాన్యాన్ని ఉచితంగా ఇస్తామని కూడా పుతిన్ ప్రకటించారు. పాశ్చాత్య శక్తులు ఆఫ్రికాను మునుపటిలా దోపిడీ చేయలేరనే వాస్తవాన్ని ఇవన్నీ సూచిస్తున్నాయి. బహుళ ధ్రువ ప్రపంచం ఆఫ్రికాకు గొప్ప అవకాశాలకు ద్వారాలు తెరుస్తున్నది.

/'దేశాభిమాని' సౌజన్యంతో/

జనవాక్యం

ధరా భారతం...

రోజూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సగటు భారతీయుడిని పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఆదాయం అలాగే ఉండి, వ్యయం రెట్టింపు అవుతూ ఆర్థిక స్థితిని తలకిందులు చేస్తున్నాయి. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు శాతాన్ని దాటి పైపైకి పోతోంది. అది నాలుగు శాతంగా ఉండడం ఆర్థిక స్థితికి ఆరోగ్యకరం. ముఖ్యంగా పాలు, పప్పులు, ఆహార వస్తువుల ధరలు పెరుగుతూ పోవడం ఆందోళనకరం. తిండి కోసం వెచ్చించడం పెరగడం వల్ల తక్కువ ఆహారం తీసుకోవడం, దాని వల్ల పోషకాహారలోపం మెల్లగా తలెత్తుతుంది. ఇప్పటికే మానవ అభివృద్ధి సూచీలో భారత్ పరిస్థితి మెరుగ్గా లేదు. మరింతగా దిగజారిపోతున్నది. బ్యాంకుల్లో కరెన్సీ లభ్యత, వడ్డీ రేట్లు తగ్గించడం, పెంచడం తరహా ఆర్థిక చర్యల్ని మించి ప్రభుత్వం చెయ్యాల్సిన సమగ్ర కార్యాచరణ చాలానే ఉంది. రానున్న ఖరీఫ్‌లో కూడా పంటలు బాగా వస్తాయన్న ఆశ లేదు. వర్షపాతం తక్కువ. ఉష్ణోగ్రతలు ఎక్కువ. దేశానికి అవసరమైన పంటల దిగుబడి, వైవిధ్యంపై దృష్టి పెట్టాలి. సాగుబడికి ఆర్థిక, వైజ్ఞానిక తోడ్పాటు అందించాలి. పంట నిల్వ సామర్థ్యం పెంచాలి. మార్కెట్ పెడపోకడల్ని నియంత్రించాలి. దిగుబడులపై ఆధార పడే స్థితి నుంచి స్వావలంబన దిశగా అడుగులు వేయాలి. దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు మొదటి అడుగులు బలంగా పడాలి. ప్రపంచ ఆర్థిక స్థితిగతులు, యుద్ధ రాజకీయాలు, పర్యావరణ మార్పులు ఎటూ మన చేతిలో ఉండేవి కావు. వాటి ప్రభావాన్ని తట్టుకొని ముందుకు సాగాలంటే ఉన్న వనరుల్ని సమర్థవంతంగా మార్చుకోవాలి. ఈలోగా మానవ వనరుల అభివృద్ధికి పెద్దపీట వెయ్యాలి. ధరల్ని అదుపులో ఉంచి, ఆహార లభ్యత పెంచడం అందులో ముఖ్యమైన అంశం. ధరాభారాల్ని ఉపేక్షించి దూరాభారాల విజన్లను ఆవిష్కరించడం సాధ్యం కాదు.

- డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం.

కాంగ్రెస్ గూటికి జ్యోతిరాదిత్య విధేయుడు

భోపాల్ : బిజెపి నేత, కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి జ్యోతిరాదిత్య సింధియా విధేయుడు సమందర్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమందర్ పటేల్ శుక్రవారం తన మద్దతుదారులతో కలిసి నీముచ్‌లోని తన స్వస్థలమైన జవాద్ నుంచి 800 వాహనాలతో రాష్ట్ర రాజధాని భోపాల్‌లోని పిసిసి కార్యాలయానికి చేరుకుని, ఆ రాష్ట్ర పిసిసి చీఫ్ కమల్‌నాథ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా కమల్‌నాథ్ మాట్లాడుతూ.. 'ఈ రాష్ట్రంలో ప్రజాభిప్రాయంతో 2018లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రస్తుతం సిఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్ ప్రభుత్వం గుర్రం వ్యాపారం ద్వారా వచ్చిన డబ్బుతో అధికారంలోకి వచ్చింది. శివరాజ్‌సింగ్ అధికారంలో అవినీతి రాజ్యమేలుతుంది. కేవలం అవినీతి మాత్రమే కాదు. మహిళలు, రైతులు, యువతపై జరుగుతున్న అఘాయిత్యాల్లో కూడా మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రజలు శివరాజ్ సింగ్ ప్రభుత్వానికి వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నారు' అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చే సమందర్ పటేల్ కాంగ్రెస్‌లో చేరారని కమల్‌నాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడం తనకెంతో సంతోషంగా ఉందని పటేల్ అన్నారు. ఇటీవల శివపురి జిల్లా కొలారస్ ప్రాంతంలో జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి పనిచేస్తున్న బైజ్‌నాథ్ సింగ్ యాదవ్ తన కార్యకర్తలతో కలిసి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ ఏడాది చివర్లో ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పలువురు బిజెపి నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు.

సహాయక శిబిరంలో బాధితులను పరామర్శిస్తున్న సీతారాం ఏచూరి

మణిపూర్ గవర్నర్ అనుసూయ ఉయికేతో భేటీ అయిన ఏచూరి, ప్రతినిధులు

గుండెలను పిండేశాయి

సహాయక శిబిరాల్లో బాధితుల వ్యథార్థ గాథలపై సీతారాం ఏచూరి

- గవర్నర్ అనుసూయ ఉయికే, ఆర్చిబిషప్, ప్రముఖులతో బృందం భేటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్ ప్రజల కష్టాలు గుండెలను పిండేశాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం పనితీరు అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. మణిపూర్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు శనివారం మణిపూర్‌లోని వివిధ ప్రాంతాల్లో సిపిఎం ప్రతినిధి బృందం పర్యటించింది. ఇంఫాల్ చేరుకున్న బృందం మూడు సహాయ శిబిరాలను సందర్శించింది. మొయిరాంగ్‌లో ఒక సహాయ శిబిరం, చురచంద్‌పూర్‌లో రెండు సహాయ శిబిరాలను నేతలు సందర్శించారు. మణిపూర్ గవర్నర్ అనుసూయ ఉయికేని శుక్రవారం రాత్రి కలిసి, గంటసేపు చర్చలు జరిపారు. సహాయక శిబిరాల్లో ఉన్న భయానక పరిస్థితులను మెరుగుపరిచేలా జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను అభ్యర్థించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు తమ పార్టీ తరపున సంపూర్ణ సహకారాన్ని అందజేస్తామని సీతారాం ఏచూరి హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి సిపిఎం త్రిపుర, అస్సాం, మణిపూర్ రాష్ట్ర కార్యదర్శులు జితేంద్ర చౌదరి, సుప్రకాష్ తాలూక్‌దర్, క్షత్రిమయుమ్ శాంత, కేంద్ర కమిటీ సభ్యులు డెబ్లీనా హెంబ్రామ్ తదితరులు హాజరయ్యారు.

వివిధ ప్రజాసంఘాలు, పార్టీలతో నేతల సమావేశం

వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులతో సిపిఎం నేతలు సమాలోచనలు జరిపారు. మణిపూర్ ప్రజలకు బిజెపి ద్రోహం చేసిందన్న భావనను ఆ సంఘాలు పంచుకున్నాయి. శనివారం సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. సీతారాం ఏచూరి, క్షత్రిమయుం శాంత, మాజీ ముఖ్యమంత్రి ఓక్రమ్ ఇబోబీ సింగ్, పిసిసి అధ్యక్షుడు కైషమ్ మేఘచంద్ర సింగ్ నాయకత్వం వహించారు.

సమస్యలు పరిష్కరించాల్సిన వారే మంటలు పెట్టారు

సమస్యలను పరిష్కరించాల్సిన వారే మణిపూర్‌లో మంటలు పెట్టారని ఆర్చిబిషప్ డొమినిక్ లూమోన్ అన్నారు. ఆర్చ్‌బిషప్ హౌస్‌లో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రతి జాతికి దాని సొంత ఆందోళనలు, భయాలు ఉన్నాయి. దీనిని ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. ఇది జరగలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానమే ఘర్షణకు దారితీసింది" ఆర్చ్ బిషప్ అన్నారు. "దాడులలో కాథలిక్ చర్చిలకు, విద్యాసంస్థలకు జరిగిన నష్టం లెక్కించలేనిది. రాష్ట్రంలో చర్చి ఆధ్వర్యంలో నడిచే పాఠశాలల్లో 60 వేల మందికి పైగా పిల్లలు చదువుతున్నారు. 200 నుంచి 3,000 మంది విద్యార్థులతో చిన్న, పెద్ద పాఠశాలలు ఉన్నాయి. చర్చిలకు అనుబంధంగా ఉన్న అనేక పాఠశాలలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పెద్ద మొత్తంలో వస్తువులు దోచుకెళ్లారు. వేలాది మంది చదువులు ఆగిపోయాయి. చర్చి ఆస్తులకు రూ.50 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇప్పటివరకూ ప్రభుత్వ ప్రతినిధులు ఇటువైపు చూడలేదు" అని ఆర్చి బిషప్ అన్నారు. శాంతి చర్చలు జరగనందున సహాయక చర్యలు కూడా అసాధ్యమని ఆర్చ్ డియోసెస్ వికార్ జనరల్ వర్గీస్ అన్నారు. "సహాయ సామాగ్రి తీసుకెళ్లే ట్రక్కులు రోడ్డుపైనే నిలిచిపోయాయి. ఇంటర్నెట్ నిషేధంతో బ్యాంకులు, పోస్టాఫీసుల పనితీరుకు అంతరాయం కలుగుతోంది" అని అన్నారు.

మణిపూర్‌లో జి-20 సదస్సు నిర్వహించండి

- కేంద్రంపై అఖిలేష్ ఆగ్రహం

లక్నో: మణిపూర్‌లో జి-20 సదస్సు నిర్వహించకపోవడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ శనివారం ప్రశ్నలు సంధించారు. అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. మణిపూర్‌లో పరిస్థితి సాధారణ స్థితి నెలకొంటే జి-20 సదస్సును అక్కడ ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. 'జి-20 కా చునావ్ కనెక్షన్' సెషన్‌లో భాగంగా ఆయన మాట్లాడారు. 'దేశవ్యాప్తంగా జి20 సెషన్లను కేంద్రం నిర్వహిస్తోంది. ఉత్తరప్రదేశ్, ఢిల్లీలతో సహా దేశవ్యాప్తంగా అనేక చోట్ల ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది. కానీ మణిపూర్ సమస్యపై సరిగా స్పందించడం లేదు. అక్కడ పరిస్థితులు సాధారణ స్థాయికి చేరాయని నాయకులు చెబుతున్నారు. నిజంగా అక్కడ అల్లర్లు లేకపోతే ప్రస్తుతం జరిగే జీ20 మీటింగ్‌లను మణిపూర్‌లో నిర్వహించవచ్చు.' అని అఖిలేష్ యాదవ్ అన్నారు. "దేశంలో ఒక రాష్ట్రం బాగానే ఉందని మీరు చెబుతుంటే, అక్కడ జి-20 ఈవెంట్ ఎందుకు నిర్వహించడం లేదు? బిజెపి మణిపూర్‌లో జి-20 ఈవెంట్‌ను నిర్వహించి, పరిస్థితి బాగానే ఉందని ప్రపంచానికి చూపించాలి." అని చెప్పారు.

సైప్రస్ కార్మికోద్యమ నేత మెహమత్ సెయాస్‌కు సిఐటియు నివాళి

న్యూఢిల్లీ : సైప్రస్ కార్మికోద్యమ నేత, అంతర్జాతీయ కార్మిక వర్గ నాయకుడు మెహమత్ సెయిస్ మృతికి సిఐటియు సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సైప్రస్ కార్మికోద్యమంలో విశేష కృషిచేసిన సెయిస్ అంతర్జాతీయ కార్మిక సమాఖ్య అయిన డబ్ల్యుఎఫ్‌టియుఎ అనుబంధ సంఘం రివల్యూషనరీ ట్రేడ్ యూనియన్స్ ఫెడరేషన్ (డిఇవి-ఐఎస్)లో కూడా పనిచేశారు. సైప్రస్‌లో కార్మిక వర్గ పునాదులను విస్తరించడానికి ఆయన బాగా పాటుపడ్డారు. కార్మికుల, సైప్రస్ ప్రజల న్యాయమైన డిమాండ్లు, సమకాలీన పరిస్థితుల అవసరాలను నెరవేర్చడానికి తన జీవితమంతా పోరుబాటకే అంకితం చేశారు. ఆయన నాయకత్వంతో డిఇవి-ఐఎస్ కార్మిక హక్కుల కోసం, వారి ప్రయోజనాల కోసం పోరాడింది. ఆయన వారసత్వాన్ని, సేవలను కొనసాగించేందుకు కృషి చేస్తామని సిఐటియు ప్రతిన చేసింది. పాలక వర్గాల దోపిడీ విధానాలు, దాడులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొంది.

3 రైళ్లలో అగ్ని ప్రమాదాలు

- వేర్వేరు చోట్ల ఘటనలు
- నాగ్‌పూర్‌లో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ నిలిపివేత

న్యూఢిల్లీ : వివిధ ప్రాంతాల్లోని మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో శనివారం అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పలు బోగీలు దగ్ధమయ్యాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సమీపంలో తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. శనివారం ఉదయం తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్-2 బోగీలో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన సిబ్బంది రైలును నాగ్‌పూర్ సమీపంలో నిలిపేశారు. ప్రయాణికులు బోగి నుంచి కిందకు దిగి పరుగులుపెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో ఎవరికీ హాని జరగలేదని, ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

బెంగళూరులో ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్..

కర్ణాటకలోని బెంగళూరులో ఉన్న సంగోలి రాయన్న రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న ఓ రైలులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ శనివారం ఉదయం 5:45 గంటలకు చేరుకుంది. ప్రయాణికులంతా దిగిన తర్వాత ప్లాట్‌ఫామ్‌పై రైలును నిలిపివుంచారు. ఉదయం 7:10 గంటలకు రైలులోని బి1, బి2 బోగీల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్టేషన్‌లో పొగలు దట్టంగా అలముకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. రైలులో ఎవరూ లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఉదయం 7:10 గంటలకు ప్రమాదం జరిగితే.. అగ్నిమాపక సిబ్బంది 7:35కు చేరుకున్నారని స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లో కూడా...

ఉదయ్‌పూర్-ఖజురహో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ సిటీలోని సిథోలి రైల్వేస్టేషన్‌కు చేరుకోగానే రైలు ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన లోకో పైలట్ రైలును అక్కడికక్కడే నిలిపేశారు. ఇంజిన్‌లో మంటలు గురించి తెలియగానే ప్రయాణికులు రైలు దిగి పరుగులు తీశారు. ముందుగా లోకో పైలట్ రైలింజన్‌లోంచి మంటలు రావడాన్ని గమనించారని, ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంటు వ్యవస్థను పూర్తిగా ఆపేసి మంటలను అదుపులోకి తెచ్చారని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన రైలు ఇంజిన్‌ను తొలగించి, మరో ఇంజిన్‌తో రైలును గమ్యస్థానానికి పంపినట్లు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నామన్నారు.

రష్యా మిలటరీ స్థావరంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

కీవ్ : పశ్చిమ రష్యాలోని మిలటరీ వైమానిక స్థావరంపై పేలుడు పదార్థాలతో నిండిన డ్రోన్‌తో ఉక్రెయిన్ శనివారం దాడి చేసింది. ఆ దాడిని మిలటరీ అధికారులు భగ్నం చేసినా ఒక విమానం ధ్వంసమైందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. మాస్కో కాలమానం ప్రకారం ఉదయం 10గంటలకు ఈ దాడి జరిగిందని రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. నొవ్‌గొర్డో ప్రాంతంలో తీవ్రవాద దాడి వెనుక ఉక్రెయిన్ ప్రభుత్వ పాత్ర వుందని ఆ ప్రకటన పేర్కొంది. వైమానిక స్థావరం సిబ్బంది డ్రోన్‌ను గుర్తించి, వెంటనే దానిని ధ్వంసం చేశారని, ఈ తీవ్రవాద దాడితో వైమానిక క్షేత్రంలో మంటలు చెలరేగాయని ఆ ప్రకటన వివరించింది. వెంటనే అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆర్పివేశాయని, ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని తెలిపింది. ఆ తర్వాత ఉక్రెయిన్ సరిహద్దుల్లోని బెల్గొరాడ్ ప్రాంతంపై మరో డ్రోన్‌ను కూల్చివేశారు. దీనివల్ల ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. గత కొంత కాలంగా రష్యా భూభాగంపై డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. మాస్కో గగనతలంపై కూడా డ్రోన్‌లతో దాడి జరుగుతోంది.

రోడ్డెక్కిన మణిపూర్ మహిళలు

ఇంఫాల్ : మణిపూర్‌లో మహిళలు భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఉఖ్రుల్ జిల్లాలో తోవాయి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ముగ్గురు కుకీలు హత్యకు గురయ్యారు. ఈ ఘటనను నిరసిస్తూ కుకీ-జో కమ్యూనిటీ ఆధిపత్యం ఉన్న కాంగ్‌పోక్పి జిల్లాలో వందలాది మంది మహిళలు శుక్రవారం మధ్యాహ్నం నుంచి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. శనివారం కూడా వారి ఆందోళన కొనసాగింది. కుకీల హత్యపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా చర్యలు చేపట్టాలని పెద్దపెట్టున నినదించారు. కొండ ప్రాంతాల్లో అస్సాం రైఫిల్స్‌ను మోహరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొండ జిల్లాల మాదిరిగానే మణిపూర్‌లోని అన్ని లోయ జిల్లాల్లో ఎఎఫ్ఎస్‌పిఎతో భద్రత కల్పించాలని గిరిజన ఐక్యత కమిటీ కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఎఎఫ్ఎస్‌పిఎ తొలగింపు వల్లే శుక్రవారం హత్యలు జరిగాయని గిరిజన ఐక్యత కమిటీ మీడియా సెల్ కోఆర్డినేటర్ అన్నారు.

ఏడుగురు శిశువుల దారుణ హత్య

- ఓ నర్సు ఘాతుకం



లండన్ : ఏడుగురు నవజాత శిశువులను ఓ నర్సు దారుణంగా హత్య చేసినట్లు బ్రిటన్‌లోని ఓ కోర్టు నిర్ధారించింది. 2015 జూన్ నుంచి 2016 జూన్ మధ్య కాలంలో వాయువ్య ఇంగ్లాండ్‌లోని కౌంటెస్ ఆఫ్ చెస్టర్ హాస్పిటల్‌లో పనిచేసే నర్సు లూసీ లెట్బీ (33) ఏడుగురు నవజాత శిశువుల్ని హత్య చేసింది. మరో ఆరుగురు శిశువుల్ని చంపేందుకు ప్రయత్నించిందని ఆమెపై ఆరోపణలు వచ్చాయి. అనారోగ్యంతో లేదా నెలలు నిండకుండానే జన్మించిన శిశువులకు ఇంజెక్ట్ చేసి, లేదా వారికి ఎక్కువ పాలు తాగించి, ఇన్సులిన్‌తో విషపూరితం చేసి చంపిందని ఆ ఆసుపత్రి యాజమాన్యం ఫిర్యాదు చేసింది. గతంలో రెండుసార్లు ఆమెను పోలీసులు అరెస్టు చేసి, ఆ తరువాత విడుదల చేశారు. 2020లో మూడవసారి పోలీసులు ఆమెను అరెస్టు చేసి కస్టడీలో ఉంచారు. ఈ కేసుపై ఉత్తర ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్ క్రౌన్ కోర్టులో వాదనలు జరిగాయి. ఆమె తరపున బారిస్టర్ బెన్ మైయర్స్ వాదించారు. లూసీ తనకు అప్పగించిన పనిని ఎంతో ఇష్టపడి, నిబద్ధతతో కష్టపడి పనిచేసేదని కోర్టుకు బెన్ తెలిపారు. నలుగురు సీనియర్ వైద్య బృందం తమ ఆసుపత్రి వైఫల్యాలను కప్పిపుచ్చడానికే తనపై నిందలు మోపారని లూసీ ఆవేదన వ్యక్తం చేశారు. విచారణలో లూసీ తన సహోద్యోగులకు పంపిన మెసేజ్‌ల ద్వారా ఆమెను దోషిగా కోర్టు నిర్ధారించింది. 22రోజులపాటు జరిగిన వాదనల అనంతరం కోర్టు ఈ నెల 18న లూసీనే హంతకురాలిగా నిర్ధారించింది. సోమవారం కోర్టు ఆమెకు శిక్ష ఖరారు చేయనుంది. లూసీ తన వృత్తికి పూర్తిగా ద్రోహం చేసిందని ఆ ఆసుపత్రికి చెందిన డాక్టర్ రవి జయరామ్ మీడియాతో అన్నారు.

ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో అన్ని వ్యవస్థలు

- రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ: దేశంలోని అన్ని వ్యవస్థలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. వ్యవస్థలన్నింటిలోనూ తన మనుషులను ఏర్పాటు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాల పార్లమెంటు సమావేశాల అనంతరం వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ఆయన శుక్రవారం జమ్ము కాశ్మీర్‌లోని లడఖ్‌లో పర్యటించారు. కొద్దిసేపు బైక్ రైడ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడారు.

కేంద్ర మంత్రుల్లో ఎవరిని అడిగినా తమ మంత్రిత్వ శాఖలను వాస్తవంగా నిర్వహిస్తున్నది తాము కాదని, ఆర్ఎస్ఎస్ నియమించిన వ్యక్తులే నిర్వహిస్తున్నారని చెబుతారని రాహుల్ చెప్పారు. ప్రతి విషయంలోనూ ఆర్ఎస్ఎస్ వ్యక్తుల ప్రమేయం ఉంటోందన్నారు. అన్ని వ్యవస్థలనూ ఆర్ఎస్ఎస్సే నడుపుతోందని, ప్రతి వ్యవస్థలోనూ ఆర్ఎస్ఎస్ తన మనుషులను ఏర్పాటు చేస్తోందని రాహుల్ తెలిపారు. లేహ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన రాహుల్ యువతతో మాట్లాడారు. అంతకుముందు రాహుల్ గాంధీ లేహ్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్‌ను తిలకించారు. భారత దేశానికి 1947లో స్వాతంత్ర్యం లభించిందని, రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత ఆ స్వాతంత్ర్యం బలపడిందని చెప్పారు. ఎన్నో నిబంధనల సమాహారమే రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగ దార్శనికతకు అనుగుణంగా వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా అమలు చేయాలన్నారు.

యుపి, హిమాచల్‌లో వరద బీభత్సం

- హిమాచల్‌లో 16కి పెరిగిన మృతులు
- వరదనీటిలోనే ఉన్నావ్

లక్నో, సిమ్లా : ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో వరుణుడి బీభత్సం కొనసాగుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో పలుచోట్ల కొండ చరియలు విరిగి పడుతున్నాయి. చెట్లు కూలిపోయాయి. నివాసాలు ధ్వంసమయ్యాయి. సిమ్లా ఏరియాలో శుక్రవారం కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 16కు పెరిగింది. ఘటనా ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన స్పెషల్ టీమ్స్ శిథిలాల నుంచి 16 మతదేహాలను వెలికితీశాయి. సిమ్లాలోనేగాక ఇంకా చాలాచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయని, రోడ్ల వెంట చెట్లు కూలాయని ఆయా ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని, నివాసాలు కూలిపోయి నిరాశ్రయులైన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలకు డ్యామ్‌ల నుంచి నీటిని విడుదల చేయడంతో ఉన్నావ్ గ్రామం నీటిలో మునిగిపోయింది. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లు, కాలనీలు పూర్తిగా మునిగిపోయాయి. అక్కడి కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. అత్యవసరంగా ప్రజలు ఎక్కడికైనా వెళ్లాలంటే పడవల సహాయంతో వెళ్తున్నారు. ఉన్నావ్‌లోని గంగానది ఒడ్డున నివసించే ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. గంగానది నీటిమట్టం ప్రమాదకర స్థాయికి కొద్ది దూరంలోనే ఉండటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చూస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలపై నిఘా ఉంచాలని డిఎం అపూర్వ దూబే ఆదేశాలు ఇచ్చారు. దీంతో వరద సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. మరోవైపు 26 గ్రామాలు వరదల బారిన పడ్డాయని, ప్రజలకు సహాయం కోసం కొన్ని నిత్యావసర సామాగ్రిని అందిస్తున్నామని డిఎం తెలిపారు. మరోవైపు పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

బంగర్‌మావు, సఫీపూర్, ఉన్నావ్ సదర్ మరియు బిఘపూర్ కత్రిలోని కొన్ని ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో అక్కడ నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉన్నావ్‌లో వరదనీటితో నిండిన రహదారి

కేరళలో పింఛన్ల పంపిణీ ప్రారంభం

- ఓనం సందర్భంగా 60 లక్షల మందికి అందజేత

తిరువనంతపురం : ఓనం సందర్భంగా లబ్ధిదారులందరికీ రెండు నెలల సంక్షేమ పింఛను పంపిణీని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శనివారం ప్రారంభించారు. సామాజిక భద్రతా పింఛనుకు రూ.1,550 కోట్లు, సంక్షేమ బోర్డు పింఛనుకు రూ.212 కోట్లు కలిపి రూ.1,762 కోట్లు కేటాయించినట్లు సిఎం తెలిపారు. సుమారు 60 లక్షల మందికి రూ.3,200 చొప్పున పింఛన్ల పంపిణీ ఈ నెల 23 నాటికి పూర్తి చేయనున్నారు. కేరళలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది. అప్పటి నుంచి ఓనం సందర్భంగా ఒకేసారి రెండు నెలల పంపిణీ కొనసాగుతోంది. పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిఎఫ్ఎంఎస్) సాఫ్ట్‌వేర్ ద్వారా ఆర్థిక సహాయ కార్యక్రమాలన్నీ చేపట్టాలన్న కేంద్రం నిబంధనలను కేరళ రాష్ట్రం అమలు చేస్తోంది. అయినప్పటికీ కేంద్రం వాటాగా లబ్ధిదారులకు అందాల్సిన రూ.580 కోట్ల సహాయం రాష్ట్రానికి అందలేదు. మొత్తం 60 లక్షల మంది లబ్ధిదారులలో జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఎపి) ద్వారా 6,88,329 మందికి కేంద్ర సాయం అందాల్సి ఉంది. కేంద్రం వాటా అందనప్పటికీ 2021 జనవరి నుంచి ఎన్ఎస్ఎపి లబ్ధిదారులతో సహా అర్హులైన సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులందరికీ రాష్ట్రప్రభుత్వం పూర్తి మొత్తాన్ని చెల్లిస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం రాజీ లేకుండా నిలబెట్టుకుంటోందని సిఎం విజయన్ ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు.

కోడ్‌ను ఉల్లంఘిస్తున్న బిజెపి

ఇసికి సిపిఎం ఫిర్యాదు

అగర్తల : త్రిపురలో రెండు అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా అధికార బిజెపి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తోందని సిపిఎం విమర్శించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలోని ధన్‌పూర్, బాక్సానగర్ శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు ఎన్నికల కార్యాలయానికి వెళుతుండగా అధికారులు తమ ప్రదర్శనను అడ్డుకున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి విమర్శించారు. నిషేధాజ్ఞలు అమలులో ఉన్నందున ప్రదర్శనకు అనుమతి లేదని ఎన్నికల అధికారులు తెలిపారని, అదే ప్రాంతంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తుంటే ఎవరూ నిరోధించలేదని ఆయన చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిని అదుపు చేయడంలో అధికారులు విఫలమైతే మొత్తం ఎన్నికల ప్రక్రియే అపహాస్యం పాలవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి పునీత్ అగర్వాల్‌కు రాసిన లేఖలో చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించినప్పటికీ ఆంక్షలు అమలులో ఉన్న ప్రదేశంలో ప్రసంగించకుండా ముఖ్యమంత్రి, మంత్రులు, బిజెపి నేతలను అడ్డుకునేందుకు ఏమీ చేయలేదని విమర్శించారు. 'బిజెపి ప్రభుత్వాన్ని పొగుడుతూ ఏర్పాటు చేసిన ప్రచార పోస్టర్లు, కటౌట్లు, ఇతర సామగ్రిని తొలగించాల్సిందిగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అధికారులను కోరాము. వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని చౌదరి తన ఫిర్యాదులో తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాల్సిన అధికార పార్టీ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దురదృష్టకరమని, ఎన్నికల ప్రయోజనాల కోసం ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు.

విద్వేష ప్రసంగం ఎవరు చేసినా ఒకటే

- మతంతో నిమిత్తం లేకుండా చర్యలు తీసుకోవాలి
- సుప్రీం స్పష్టీకరణ

న్యూఢిల్లీ : ఏ మతానికి వ్యతిరేకంగా విద్వేష ప్రసంగం చేసినా ఒకే రకంగా చూడాల్సిన అవసరముందని, నేరస్తుడి మతంతో సంబంధం లేకుండా చట్టానికి అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరముందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. విద్వేష ప్రసంగాలను ఎదుర్కొనే విషయంలో తెహసీన్ పూనేవాలా కేసులో 2018లో ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ భట్టిలతో కూడిన బెంచ్ పేర్కొంది. ఈ అంశంపై దాఖలైన పలు పిటిషన్లను శుక్రవారం బెంచ్ విచారిస్తూ పై వ్యాఖ్యలు చేసింది. "ఏ పక్షం వారు విద్వేష వ్యాఖ్యలు చేసినా వాటిని ఒకే తీరున చూడాలి. ఈ విషయంలో మేం చాలా స్పష్టంగా వున్నాం. విద్వేష ప్రసంగాలకు పాల్పడిన వారెవరైనా వారిపట్ల చట్టానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందే. ఇప్పటికే మా అభిప్రాయాన్ని మేం వెల్లడించాం. మళ్లీ పునరావృతం చేయాల్సిన అవసరం వుండదు." అని బెంచ్ పేర్కొంది. కేరళలో జులైలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ యువజన విభాగం ర్యాలీ సందర్భంగా 'హిందువులను చంపండి' అంటూ నినాదాలు చేశారని ఒక పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దానిపై కోర్టు స్పందిస్తూ, మతంతో సంబంధం లేకుండా విద్వేష ప్రసంగం ఎవరు చేసినా ఒకటేనని, దాన్ని సహించరాదని స్పష్టం చేసింది. నుహ్‌లో ఇటీవల అల్లర్ల సందర్భంగా ముస్లింలపై చేసిన వ్యాఖ్యలను షహీన్ అబ్దుల్లా సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు. ఆ నేపథ్యంలో తాజాగా శుక్రవారం కోర్టు విద్వేష ప్రసంగాలపై దాఖలైన పిటిషన్లను విచారించింది. కేరళలో ఐయుఎంఎల్ ర్యాలీ సందర్భంగా రెచ్చగొట్టే నినాదాలు చేసిన 300 మందిపై ఆ రాష్ట్ర పోలీసులు కేసులు పెట్టారు. ఐయుఎంఎల్ కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ కూటమిలో భాగం కావడం గమనార్హం.

ఎఐపిడబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శిని బేషరతుగా విడుదల చేయాలి

- పోలీసుల అత్యాచారాలను ఆపాలి
- ఎఐపిడబ్ల్యుఎఫ్ డిమాండ్

న్యూఢిల్లీ : అఖిల భారత తేయాకు తోటల కార్మికుల సమాఖ్య (ఎఐపిడబ్ల్యుఎఫ్) ప్రధాన కార్యదర్శి జియాల్ ఆలమ్‌ను దారుణంగా కొట్టి, అరెస్టు చేయడాన్ని సమాఖ్య తీవ్రంగా ఖండించింది. బెంగాల్ పోలీసు యంత్రాంగం కుట్రతో, ఉద్దేశపూరితంగానే ఈ దారుణానికి పాల్పడిందని సమాఖ్య పేర్కొంది. జియాల్ ఆలమ్‌తో సహా నేతలందరినీ విడుదల చేయాలని, పశ్చిమ బెంగాల్‌లో దారుణమైన పోలీసు రాజ్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా తేయాకు తోటల సంఘాలకు చెందిన వారందరూ ముందుకు వచ్చి ఈ చర్యలను ఖండించాలని, ఈ నీచపుటెత్తుగడలను నిరసించాలని ఎఐపిడబ్ల్యుఎఫ్ కోరింది.

ఈ నెల 16వ తేదీ రాత్రి జియాల్ ఆలమ్‌ను అరెస్టు చేసి, 17వ తేదీన మరో నలుగురు తేయాకు తోటల నాయకులతో కలిపి ఆయనను కోర్టులో హాజరుపరిచారు. వారికి బెయిల్ రానివ్వకుండా చేసేందుకు నాన్ బెయిలబుల్ అభియోగాలను మోపారు. మొత్తంగా కార్మిక వర్గ ఉద్యమంపై ప్రత్యేకంగా తేయాకు తోటల కార్మికులపై అత్యంత దారుణమైన దాడి అని సమాఖ్య ఖండించింది.

పశ్చిమ బెంగాల్‌లోని తేయాకు పరిశ్రమలో పనిచేసే కార్మిక సంఘాల సంయుక్త వేదిక, 30కి పైగా తేయాకు కార్మిక సంఘాల సమైక్య వేదిక కలిసి ఇప్పటికే ఉత్తర బెంగాల్‌లోని తేయాకు జిల్లాల్లోని పోలీసు స్టేషన్ల వద్ద 19, 20 తేదీల్లో ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చాయి. 21, 22 తేదీల్లో తేయాకు తోటల వద్ద గేటు సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నారు. నేతలపై తప్పుడు ఆరోపణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించాయి. ఆ సంఘాల కార్యాచరణను ఎఐపిడబ్ల్యుఎఫ్ స్వాగతించింది.

త్రిపుర నుంచి కేరళ వరకు అన్నిచోట్లా తేయాకు, రబ్బర్, సుగంధ ద్రవ్యాలు, ఇతర తోటల ఫ్యాక్టరీల వద్ద 21వ తేదీన ఒక గంట పాటు గేటు సమావేశాలు నిర్వహించాలని, అనంతరం బెంగాల్ ముఖ్యమంత్రి, హోం మంత్రిలకు మెమొరాండాలు పంపించాలని ఎఐపిడబ్ల్యుఎఫ్ నిర్ణయించింది.

బీహార్ జర్నలిస్ట్ హత్య కేసులో నలుగురు అరెస్టు

పాట్నా : బీహార్‌లో దైనిక్ జాగరణ్ వార్తాపత్రిక జర్నలిస్టు విమల్ కుమార్ యాదవ్ (35) హత్య కేసులో నలుగురిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బీహార్‌లోని అరారియా జిల్లాలోని ప్రేమ్‌నగర్ గ్రామంలో తన నివాసంలోనే విమల్ కుమార్ యాదవ్‌ను శుక్రవారం దుండగులు కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరో ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో విమల్ సోదరుడు కూడా హత్యకు గురయ్యాడు. వ్యక్తిగత కక్షల వల్లే విమల్ హత్యకు గురైనట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: C1/196/2023

ఫారమ్ నెం.VI (ఎ)

ది.18-08-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాధమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం **పేరంటాలపల్లి** గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ +41.5 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనల ననుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ ప్రభావ మదింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జి 12011/74/2005-ఎ1, తేది. 25-10-2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్టు ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, కె.ఆర్.పురం, పశ్చిమగోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుచూ ప్రభుత్వ (భూసేకరణ), డిపార్టుమెంటు, తేది. 18-06-2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ, విక్రయములు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోవచ్చును.

షెడ్యూలు

గ్రామం: పేరంటాలపల్లి — మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	రి.సర్వే .నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడములు	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	6-42	వెట్ల శారద భర్త మంగి రెడ్డి	పుంజ	గోదావరి	ఖాళీ స్థలం	సి సి రోడ్	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
2	గ్రామ కంఠం	---	6-61	కోపల బుల్లబ్బాయి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	సోలార్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కోపాల లక్ష్మి	ఇరాన్ షెడ్ షెడ్ , వెదురు గోడలు	సీతా ఫలం-1, టేకు-1
3	గ్రామ కంఠం	---	6-46	వెట్ల మురళి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెట్ల గౌరమ్మ	కమ్యూనిటి హాల్	సి సి రోడ్	తాటాకు ఇల్లు	---
4	గ్రామ కంఠం	---	6-60	వెట్ల గౌరమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	వేట్ల మురళీ రెడ్డి	సి సి రోడ్	కమ్యూనిటి బిల్డింగ్	సి సి రోడ్	తాటాకు ఇల్లు	---
5	గ్రామ కంఠం	---	6-24	వెట్ల నారాయణ రెడ్డి తండ్రి కన్నా రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	కోపాల శారదమ్మ	సోలార్ పవర్ ప్లాంట్	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్	చింత-2, మామిడి-3, నిమ్మ-2, జామ-1, సీతా ఫలం-3, బత్తాయి-1
6	గ్రామ కంఠం	---	6-25	వెట్ల భీములమ్మ భర్త కన్నం రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	వేట్ల నారాయణ రెడ్డి	సోలార్ పవర్ ప్లాంట్	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	---
7	గ్రామ కంఠం	---	7-66	వెట్ల నరేష్ రెడ్డి తండ్రి రామ కృష్ణ రెడ్డి	పుంజ	సి సి రోడ్	వేట్ల సీతమ్మ	వేట్ల గోపాల రెడ్డి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	సీతా ఫలం-10, మామిడి-2, జామ-3
8	గ్రామ కంఠం	---	6-44	వెట్ల సీతమ్మ భర్త తమ్మి రెడ్డి	పుంజ	వేట్ల నరేష్	వేట్ల రామకృష్ణ రెడ్డి	కోపాల అంజనేయుల రెడ్డి	కమ్యూనిటి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	తాడి-1, నిమ్మ-1, సీతా ఫలం-10, బొప్పాయి-1, వెలగ-1
9	గ్రామ కంఠం	---	6-50	వెట్ల రామకృష్ణ రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి	పుంజ	వేట్ల సీతమ్మ	సి సి రోడ్	కోపాల అంజనేయుల రెడ్డి	కమ్యూనిటి హాల్	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	---
10	గ్రామ కంఠం	---	6-23	కోపల ఆంజనేయ రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	వేట్ల శరత్ కుమార్ రెడ్డి	సి సి రోడ్	కోపాల భీమిరెడ్డి	వేట్ల రామకృష్ణ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , బాత్ రూమ్	సీతా ఫలం-14, ఖర్జూరం-1
11	గ్రామ కంఠం	---	6-14	వెట్ల శరత్ కుమార్ రెడ్డి తండ్రి గోపాల రెడ్డి	పుంజ	వేట్ల గోపాల రెడ్డి	కోపాల అంజనేయుల రెడ్డి	కోపాల సుందర రెడ్డి	వేట్ల నరేష్ రెడ్డి	పెంకిటిల్లు , వంట పాక	---
12	గ్రామ కంఠం	---	6-15	వెట్ల గోపాల రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వేట్ల శరత్ కుమార్ రెడ్డి	కోపాల సుందర రెడ్డి	వేట్ల నరేష్ రెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్ , మేకల పాక	సీతా ఫలం-10, రావి-1, బొప్పాయి-1
13	గ్రామ కంఠం	---	6-13	కోపల భూమి రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	కోపాల సుందర రెడ్డి	సి సి రెడ్డి	కోపాల వివేక నంద రెడ్డి	కోపాల అంజనేయుల రెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్ , వంట పాక	---
14	గ్రామ కంఠం	---	6-54	కోపల సుందర్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	కోపాల భీమి రెడ్డి	వేట్ల కమల	వేట్ల గోపాల్ రెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్ , మేకల పాక , షాప్	కొబ్బరి-1, జామ-1, సీతా ఫలం-5, బత్తాయి-1
15	గ్రామ కంఠం	---	6-26	వెట్ల కమల భర్త సత్యనారాయణ రెడ్డి	పుంజ	కోపాల యశోద	కోపాల వివేకనంద రెడ్డి	వెన్నెల దేవి రెడ్డి	కోపాల సుందర రెడ్డి	ఇరాన్ షీట్ షెడ్ , వంట పాక	సీతా ఫలం-2
16	గ్రామ కంఠం	---	6-34	కోపల వివేకనంద రెడ్డి తండ్రి సుందర రెడ్డి	పుంజ	వేట్ల కమల	సి సి రోడ్	వెన్నెల దేవి రెడ్డి	కోపాల భీమి రెడ్డి	పెంకిటిల్లు , వంట పాక , మేకల పాక	---
17	గ్రామ కంఠం	---	6-8	కోపల భరత్ కుమార్ రెడ్డి తండ్రి దశరధ రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం ఫారెస్ట్	కోపాల దశరధ రెడ్డి	కోపాల శారదమ్మ	పెంకిటిల్లు , వెదురు మట్టి గోడలు	చింత-7, ఆరే -8
18	గ్రామ కంఠం	---	6-7	కోపల దశరధ రెడ్డి తండ్రి పొత్తు రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్	వెట్ల విశాలక్ష్మి	కోపాల భరత్ కుమార్ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్ , పూర్తి కానీ బాత్ రూమ్	సీతా ఫలం-7
19	గ్రామ కంఠం	---	6-11	వల్ల దేవమ్మ భర్త సూరపు రెడ్డి	పుంజ	సి సి రోడ్	కోపాల చిన్న శివాజీ రెడ్డి	కోపాల విశ్వనాద రెడ్డి	కోపాల విశాలక్ష్మి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్ , పూర్తి కానీ బాత్ రూమ్	కుంకుడు -1, సీతా ఫలం-2
20	గ్రామ కంఠం	---	6-22	కోపల చిన శివాజీ రెడ్డి తండ్రి తమ్మి రెడ్డి	పుంజ	వాళ్ళ దేవమ్మ	ఖాళీ స్థలం	కోపాల పెద్ద విశ్వ నాధ రెడ్డి	కోపాల విశాలక్ష్మి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిసి ఫ్లోరింగ్	---
21	గ్రామ కంఠం	---	6-16	వెట్ల విశాలాక్షి భర్త ఆది రెడ్డి	పుంజ	సి సి రోడ్	వాళ్ళ రామ్ కుమార్ రెడ్డి	వాళ్ళ దేవమ్మ	కోపాల దశరధ రెడ్డి	ఏసి షీట్ షెడ్ , వెదురు గోడలు	సీతా ఫలం-2, మామిడి-1
22	గ్రామ కంఠం	---	6-12	వెట్ల రామ్ కుమార్ రెడ్డి తండ్రి సూరపు రెడ్డి	పుంజ	వెట్ల విశాలక్ష్మి	ఫారెస్ట్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్	సీతా ఫలం-4, కుంకుడు-1
23	గ్రామ కంఠం	---	6-6	వెన్నెల దేవి రెడ్డి తండ్రి సరపు రెడ్డి	పుంజ	వేట్ల రమణమ్మ	సి సి రోడ్	కోపాల అర్జున్ రెడ్డి	కోపాల వివేక నంద రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , పెంకిటిల్లు , బాత్ రూమ్	మామిడి-2
24	గ్రామ కంఠం	---	6-3	వెన్నెల మురళీ రెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	వెట్ల రమణమ్మ	వెన్నెల దేవి రెడ్డి	కోపాల అర్జున్ రెడ్డి	వేట్ల కమల	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , పెంకిటిల్లు	సీతా ఫలం-2
25	గ్రామ కంఠం	---	6-41	కోపల యశోద భర్త కృష్ణ రెడ్డి	పుంజ	కోపాల చైతన్య రెడ్డి	కోపాల సుందర రెడ్డి	వేట్ల కమల	కోపాల సుధాకర్ రెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్ హౌస్	చింత-2, బొప్పాయి-1, సీతా ఫలం-10, అరటి-2, మునగ-1, వెలగ-1
26	గ్రామ కంఠం	---	6-43	కోపల సుధాకర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి	పుంజ	కోపాల చైతన్య రెడ్డి	కోపాల సుందర రెడ్డి	కోపాల యశోద	ఖాళీ స్థలం	ఆర్ సిసి బిల్డింగ్ హౌస్	---
27	గ్రామ కంఠం	---	6-19	వెట్ల రమణమ్మ భర్త సహదేవ్ రెడ్డి	పుంజ	వేట్ల తులసి రెడ్డి	వెన్నెల మురళీ రెడ్డి	వేట్ల మహేష్	కోపాల చైతన్య రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ హౌస్ , వంట పాక	మునగ-1, మామిడి-1, సీతా ఫలం-5, బొప్పాయి -1
28	గ్రామ కంఠం	---	6-35	వెట్ల తులసి రెడ్డి భర్త పొత్తు రెడ్డి	పుంజ	ఖాళి స్థలం	వేట్ల రమణమ్మ	వేట్ల మహేష్ రెడ్డి	కోపాల చైతన్య రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	సీతా ఫలం-2
29	గ్రామ కంఠం	---	6-20	వెట్ల మహేష్ రెడ్డి తండ్రి తులసి రెడ్డి	పుంజ	సి సి రోడ్	కోపాల అరవింద రెడ్డి	కోపాల గోవింద రెడ్డి	వేట్ల తులసి రెడ్డి	పెంకిటిల్లు	సీతా ఫలం-2, జామ-2
30	గ్రామ కంఠం	---	6-27	కోపల అర్జున్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	కోపాల అరవింద రెడ్డి	సి సి రోడ్	కోపాల రాంబాబు రెడ్డి	వెన్నెల దేవి రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , వంట పాక , బాత్ రూమ్ , మేకల పాక , పశువుల పాక	సీతా ఫలం-4
31	గ్రామ కంఠం	---	6-28	కోపల అరవింద్ రెడ్డి తండ్రి రాజు రెడ్డి	పుంజ	వేట్ల మహేష్ రెడ్డి	సి సి రోడ్	కోపాల రాంబాబు రెడ్డి	వెన్నెల మురళీ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , వంట పాక	సీతా ఫలం-4
32	గ్రామ కంఠం	---	6-29	కోపల పెద్ద విశ్వనాథ్ రెడ్డి తండ్రి పొత్తు రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	కోపాల చిన్న విశ్వనాద రెడ్డి	వాళ్ళ దేవమ్మ	పెంకిటిల్లు , వెదురు మట్టి గోడలు , వంట పాక	సీతా ఫలం-20, చింత-1, బొప్పాయి-3, టేకు-1, నిమ్మ-1
33	గ్రామ కంఠం	---	6-30	కోపల విశ్వనాధ్ రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	కోపాల పెద్దా శివాజీ రెడ్డి	కోపాల పెద్ద విశ్వనాధ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , ఏసి షీట్ షెడ్ , వంట పాక , మేకల పాక , కిరాణా షాప్	తాడి-2, జామ-1, చింత-1, కరివేపాకు-1
34	గ్రామ కంఠం	---	6-9	కోపల పెద శివాజీ రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	సి సి రోడ్	కోపాల బుచ్చమ్మ	వాళ్ళ లక్ష్మమ్మ	కోపాల పెద్ద విశ్వ నాధ రెడ్డి	పెంకిటిల్లు , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , మేకల పాక , పశువుల పాక	జామ-1, సీతా ఫలం-2, మామిడి-1
35	గ్రామ కంఠం	---	6-56	కోపల రాంబాబు రెడ్డి తండ్రి మంగి రెడ్డి	పుంజ	కోపాల గోవింద రెడ్డి	సి సి రోడ్	ఖాళీ స్థలం	కోపాల అర్జున్ రెడ్డి	పెంకిటిల్లు , సిసి ఫ్లోరింగ్ , వంట పాక , మేకల పాక , పశువుల పాక	సీతా ఫలం-10, మామిడి-2, చింత-1, బొప్పాయి -2
36	గ్రామ కంఠం	---	6-4	వెన్నెల భానుమతి భర్త మాధవ రెడ్డి	పుంజ	కొట్నేటి కుసుమ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కోపాల గోవింద రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , వంట పాక	జామ-1, సీతా ఫలం-2, మామిడి-1
37	గ్రామ కంఠం	---	6-45	కొట్నేటి కుసుమ భర్త సత్యనారాయణ రెడ్డి	పుంజ	వెన్నెల రామి రెడ్డి	వెన్నెల భానుమతి	ఖాళీ స్థలం	కోపాల గోవింద రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	సీతా ఫలం-1
38	గ్రామ కంఠం	---	6-32	వెన్నెల మారుతి రెడ్డి భర్త లచ్చి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెన్నెల వెంకటేశ్వర రెడ్డి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	సీతా ఫలం -4, మామిడి-1, పనస-1, బత్తాయి-1
39	గ్రామ కంఠం	---	6-53	కోపల చైతన్య రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వేట్ల కమల	వేట్ల రమణమ్మ	కోపాల యశోద	పెంకిటిల్లు	---
40	గ్రామ కంఠం	---	6\63	కోపల చిన్న రాంబాబు రెడ్డి తండ్రి సోమి రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	కిరణం కొట్టు (కోపాల చిన్న విశ్వనాద రెడ్డి)	దారి	ఏసి షీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్	రావి-1
41	గ్రామ కంఠం	---	6-49	కోపల రవి కుమార్ రెడ్డి తండ్రి రాంబాబు రెడ్డి	పుంజ	సి సి రోడ్	కోట్ల విమల	కోపాల చిన్న రాంబాబు	గవర్నమెంట్ షాప్స్ షెడ్ (ఐరన్ షీట్ షెడ్)	ఏసి షీట్ షెడ్ , ఇటుకల సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , వంట పాక , షాప్	చింత-2, మామిడి-2, సీతా ఫలం-5
42	గ్రామ కంఠం	---	6-48	వల్ల బాల కృష్ణ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	గవర్నమెంట్ ఐరెన్ షీట్ షెడ్	కిరణం కొట్టు (కోపాల చిన్నం విశ్వనాధ రెడ్డి)	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , కిరాణా షాప్	చింత-12, కుంకుడు-6, మామిడి-6, పనస-2, సీతా ఫలం-12
43	గ్రామ కంఠం	---	6-37	కోపల సావిత్రి భర్త బజారు రెడ్డి	పుంజ	సి సి రోడ్	వేట్ల చిరంజీవి రెడ్డి	వేట్ల రాజేశ్వరీ	కోపాల దమయంతి	పెంకిటిల్లు	---
44	గ్రామ కంఠం	---	6-56	కోపల జగదంబా D/o బజారు రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్	ఖాళీ స్థలం ఫారెస్ట్	కేచ్చేల బాబు రావు రెడ్డి	పెంకిటిల్లు	జీడి మామిడి-6
45	గ్రామ కంఠం	---	6-18	వెట్ల నరసింహారెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	వేట్ల చిరంజీవి రెడ్డి	సి సి రోడ్	సి సి రోడ్	వల్ల జానకి	తాటాకు ఇల్లు	మామిడి-1, నిమ్మ-1
46	గ్రామ కంఠం	---	6-39	వెట్ల చిరంజీవి రెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	వేట్ల రాజమ్మ	వేట్ల నరసింహారెడ్డి	సి సి రోడ్	వల్ల శివాజీ రెడ్డి	పెంకిటిల్లు	మునగ-2, నిమ్మ /డబ్బా -1, చింత-1, గులాబ్ జామ -1, నారింజ-1
47	గ్రామ కంఠం	---	6-16	కోపల కసి రెడ్డి తండ్రి రామి రెడ్డి	పుంజ	సి సి రోడ్	వేట్ల చిరంజీవి రెడ్డి	సి సి రోడ్	వేట్ల రాజేశ్వరీ	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , ఏసి షీట్ వంట పాక ,పశువుల పాక	జామ-1, ఎర్ర చందనం -3, మామిడి-2, చింత-2, పనస-2
48	గ్రామ కంఠం	---	6-52	వెన్నెల లచ్చి రెడ్డి తండ్రి మంగి రెడ్డి	పుంజ	సి సి రోడ్	దారి ఫారెస్ట్	ఫారెస్ట్	కోపాల కాసి రెడ్డి (వంట పాక)	పెంకిటిల్లు	జీడి మామిడి-6, సీతా ఫలం-4, దబ్బా -1, నారింజ-1
49	గ్రామ కంఠం	---	10-30	కచ్చేల బాబు రావు రెడ్డి తండ్రి రామి రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్	ఫారెస్ట్	కోపాల యశోద	ఏసి షీట్ షెడ్స్-2, వెదురు మట్టి గోడలు , వంట పాక	మామిడి-1, బొప్పాయి-2
50	గ్రామ కంఠం	---	6-22	కోపల యశోద భర్త ముత్యాలు రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్ (జీడి మామిడి తోట)	కేచ్చేల బాబురావు రెడ్డి	కేచ్చేల సరోజినీ	పెంకిటిల్లు , వంట పాక	చింత-1, టేకు-1, జీడి మామిడి-2
51	గ్రామ కంఠం	---	6-2	కెచ్చెల సరోజినీ భర్త శ్రీనివాస రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్	కోపాల యశోద	కేచ్చల హరిబాబు రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , బాత్ రూమ్	చింత-1, సీతా ఫలం-2, జీడి మామిడి-3
52	గ్రామ కంఠం	---	6-1	కెచ్చెల హరిబాబు రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్	కేచ్చేల సరోజినీ	వాళ్ళ లక్ష్మమ్మ	పెంకిటిల్లు , వంట పాక , బాత్ రూమ్ , కిరాణా షాప్	మునగ-2, నిమ్మ-3, మామిడి-1, చింత-1, సీతా ఫలం-4, తాడి-2
53	గ్రామ కంఠం	---	6-55	కోట్ల చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి భీమి రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్	కేచ్చేల హరి బాబు రెడ్డి	కోపాల పెద్ద శివాజీ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , కిరాణా షాప్	సీతా ఫలం-2
54	గ్రామ కంఠం	---	6-47	వల్ల లక్ష్మమ్మ భర్త వీరపు రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఫారెస్ట్	కేచ్చేల హరి బాబు రెడ్డి	కోపాల పెద్ద శివాజీ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , పెంకిటిల్లు , బాత్ రూమ్	కొబ్బరి-1, తాడి-1, పాల చెట్టు -1, సీతా ఫలం-3, కరివేపాకు-1
55	గ్రామ కంఠం	---	6-5	వెన్నెల బాలనంద రెడ్డి తండ్రి వెంకటేశ్వర రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	సి సి రోడ్	వెన్నెల వెంకటేశ్వర రెడ్డి	ఖాళీ స్థలం	పెంకిటిల్లు	సీతా ఫలం-5
56	గ్రామ కంఠం	---	6-33	కోపల శారదమ్మ భర్త బాబు రావు రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	కోపాల భరత్ కుమార్ రెడ్డి	వెట్ల నారాయణ రెడ్డి	తాటాకు ఇల్లు	---

సం/- **ఎస్.సరళవందనం**, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఉపాధి వేతనాలకు 'హామీ' ఏది?

- అనుసంధానం సాకుతో నిరాకరణ
- జాబ్ కార్డుల తొలగింపుతో ఇబ్బందులు
- ప్రామాణీకరణలోనూ సమస్యలు
- తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులు

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 20.8 లక్షల మంది కార్మికులు క్రియాశీలకంగా పని చేస్తున్నప్పటికీ వారికి సకాలంలో వేతనాలు అందడం లేదు. దీనికి కారణం...వారి జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ (ఎబిపిఎస్)తో అనుసంధానం కాకపోవడమే. వేతనాలు పొందాలంటే వారికి ఈ అనుసంధానం తప్పనిసరి. దక్షిణాది రాష్ట్రాలలో ఉపాధి పథకంలో మొత్తం 3.57 కోట్ల మంది లబ్ది పొందుతుండగా వారిలో 3.36 కోట్ల మంది ఎబీపీఎస్‌తో అనుసంధానమయ్యారు. ఈ నెల 17 నాటికి ఇంకా 20.8 లక్షల మంది కార్మికుల జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఈ వ్యవస్థతో అనుసంధానం కాలేదు. దీంతో వారికి వేతనాలు అందలేదు. దేశంలో ఎబిపిఎస్ కింద అర్హత పొందిన కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న ఆరు రాష్ట్రాలలో దక్షిణాదికి చెందిన ఐదు రాష్ట్రాలు ఉండడం ఓ విశేషమైతే, వాటిలో సైతం లక్షలాది మంది లబ్దిదారులు ఇప్పటికీ అనుసంధానం కోసం వేచి చూడాల్సి రావడం దురదృష్టకరం.

గడువు సమీపిస్తున్నా...

దేశవ్యాప్తంగా 14.4 కోట్ల మంది క్రియాశీలక కార్మికులు, 2.89 మంది కార్మికులకు ఇప్పటికీ ఈ వ్యవస్థతో అనుసంధానం జరగలేదని అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. ఆధార్ ఆధారిత అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేసింది. అయితే దీనిపై పలు ఫిర్యాదులు అందడంతో అనేక పర్యాయాలు గడువు పెంచారు. తాజా గడువు ప్రకారం ఈ నెల 31లోగా కార్మికులు ఎబీపీఎస్‌తో అనుసంధానం కావాల్సి ఉంది. చట్ట ప్రకారం పని చేసిన పదిహేను రోజులలో కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉంది. అయితే చెల్లింపులలో జాప్యం జరుగుతోంది. ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ దీనికి మరో అడ్డంకిగా మారింది. చాలా మంది కార్మికులు ఆధార్ సీడింగ్‌ను, ప్రమాణీకరణ (అథెంటికేషన్) ప్రక్రియను పూర్తి చేయలేకపోయారు. అవి పూర్తి చేస్తేనే వారికి వేతనాలు అందుతాయి. ఉదాహరణకు ఒక్క తెలంగాణలోనే ఆగస్ట్ రెండో వారం నాటికి సుమారు 41.99 లక్షల మంది (క్రియాశీలక కార్మికులతో కలిపి) కార్మికులకు అనుసంధానాలు పూర్తి కాలేదు. జాబ్ కార్డులు జారీ అయిన వారిని మొత్తం కార్మికులుగా (టోటల్ వర్కర్స్), 2022-23లో పని చేసిన వారిని క్రియాశీలక కార్మికులుగా (యాక్టివ్ వర్కర్స్) పరిగణిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలలో ఈ నెల 17వ తేదీ నాటికి 3,57,25,047 మంది క్రియాశీలక కార్మికులు ఉండగా, వారిలో 3,56,38,420 మందికి సీడింగ్ పూర్తయింది. 3,51,52,392 మంది ప్రామాణీకరణ ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తంగా 3,36,42,935 మంది ఎబిపిఎస్‌తో అనుసంధానం అయ్యారు. ఇంకా అర్హత సాధించని వారి సంఖ్య 20,82,112.

చిన్న చిన్న కారణాలతో...

ఫిబ్రవరి వరకూ కార్మికుల బ్యాంక్ ఖాతాలలో వేతనాలు జమ చేసే వారు. ఆధార్ ఆధారిత చెల్లింపులు కూడా చేసేవారు. ఎబిపిఎస్‌తో అనుసంధానంపై ప్రకటన చేసే సమయానికి కేవలం మూడో వంతు క్రియాశీలక కార్మికులు మాత్రమే అర్హులుగా తేలారు. ఎబిపిఎస్‌కు అర్హులు కావాలంటే కార్మికుల జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఆధార్‌తో సీడింగ్ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రామాణీకరణ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ సంక్లిష్ట ప్రక్రియ కారణంగా అనేక జాబ్ కార్డులను పొరబాటుగా తొలగించారు. అక్షర దోషాలు, చిన్న చిన్న తప్పిదాలను కారణంగా చూపారు. ఉదాహరణకు తెలంగాణలోని నారాయణ్‌పేట్ జిల్లాకు చెందిన 22 సంవత్సరాల యువకుడు, ఆమె తల్లిదండ్రులు ఉపాధి పథకం పైనే ఎక్కువగా ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారు.

వారికి ఎబీపీఎస్‌తో అనుసంధానానికి అవసరమైన జాబ్ కార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఉన్నప్పటికీ యువకుడి జాబ్ కార్డును అకస్మాత్తుగా తొలగించారు. దీంతో అతను ఉపాధి హామీ పథకం కింద పనికి అనర్హుడు అయ్యాడు. గత వేసవిలో నెల రోజులు పని చేసినా వేతనం ఇవ్వలేదని, చివరికి జాబ్ కార్డు రద్దయిందని చెప్పారని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. పనికి వెళ్లినప్పుడు మస్టర్ రోల్‌లో పేరు కనిపించని సందర్భంలో మాత్రమే క్రియాశీలక కార్మికులకు జాబ్ కార్డులో సమస్య ఉన్నదని అర్థమవుతోంది. అక్షర దోషాలు, పురుషుడు లేక స్త్రీ అనే విషయాన్ని తప్పుగా నమోదు చేయడం వంటి చిన్న చిన్న కారణాలతో జాబ్ కార్డులు ఆధార్‌తో సీడింగ్ కావడం లేదు. ఆధార్‌ను ప్రజా పంపిణీ వ్యవస్థతో, ఓటర్ ఐడీ కార్డులతో అనుసంధానం చేసే సమయంలో కూడా ఇలాంటి చిన్న చిన్న తప్పులే సమస్యలకు కారణమవుతున్నాయి.

ఒకసారి ఆధార్‌ను తప్పుగా అనుసంధానం చేసినా, పొరబాటున తొలగించినా, సీడింగ్ లేదా ప్రమాణీకరణ ప్రక్రియలో తేడాలు ఉన్నా సమస్యను పరిష్కరించడం అంత తేలిక కాదు. కొన్ని సందర్భాలలో ఫిర్యాదులు వచ్చినప్పుడు కార్మికుడు చనిపోయాడనో లేదా పని చేయడానికి ఇష్టపడడం లేదనో చెప్పి జాబ్ కార్డులను అధికారులు తొలగిస్తున్నారు. సమస్యను పరిష్కరించే ఓపిక, సహనం లేకనే వారు ఇలా కార్డుల తొలగింపునకు పూనుకుంటున్నారు.

ఆగస్ట్ 3వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా 33.23 లక్షల కార్డులను తొలగించారని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు తెలియజేసింది. అసలు జాబ్ కార్డులను తొలగించాలంటే కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కానీ వాటిని పాటిస్తున్న దాఖలాలు కన్పించడం లేదు.

ఈ సమస్యలు కూడా...

అసలు ఆధార్ సీడింగ్, ప్రామాణీకరణ ప్రక్రియ సరిగా జరిగాయా లేదా అనే విషయం కూడా కార్మికులకు తెలియడం లేదు. తగిన సాంకేతిక పరిజ్ఞానం వారిలో లేకపోవడమే దీనికి కారణం. ఎబిపిఎస్ గుర్తించిన బ్యాంక్ ఖాతాను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) మ్యాపర్‌తో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. కార్మికులకు పలు బ్యాంక్ ఖాతాలు ఉంటే తాజాగా మ్యాపింగ్ జరిపిన ఖాతాలోనే వేతనాలు జమ చేస్తారు. దీనివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఇక డిజిటల్ అటెండెన్స్ కూడా సమస్యలకు కారణమవుతోంది. ఫొటోలు తీసే సమయంలో పని ప్రదేశంలో లేకపోతే ఆ రోజుకు వేతనం లభించదు. గ్రామీణ ప్రాంతాలలో యాప్ సరిగా పని చేయకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ ప్రమాణీకరణ విజయవంతం కాకపోతే లక్షలాది మంది కార్మికులకు వేతనాలు అందవు.

మరోవైపు ఉపాధి పథకానికి నిధుల కేటాయింపులు రానురానూ తగ్గిపోతున్నాయని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బడ్జెట్ కేటాయింపులను తగ్గించడం ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ పథకాన్ని నీరు కారుస్తోందని విమర్శించాయి.

చీకట్లో పల్లెలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో అప్రకటిత విద్యుత్తు కోతలు పెరిగిపోయాయి. రాత్రి వేళ కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. డిమాండ్ మేరకు ఉత్పత్తి లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇష్టానుసారం సరఫరా ఆపేస్తున్నారు. అత్యవసర లోడ్ రిలీఫ్ పేరిట గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నిద్ర లేని రాత్రిళ్లు గడపాల్సి వస్తోందని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సాధారణంగా 13 నుంచి 14 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం జరుగుతోంది. 640 మెగావాట్ల డిమాండ్ ఉంటోంది. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఆశించినంత వర్షపాతం నమోదు కాలేదు. గత నెలలో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలు మినహా ఉమ్మడి జిల్లాలో ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. ఇదే సమయంలో ఎండల తీవ్రత కూడా అధికంగానే ఉంది. దీంతో ప్రస్తుతం జిల్లాలో విద్యుత్తు వినియోగం వేసవిలో ఉన్నట్లే ఉంది. సాయంత్రం 6 గంటల నుంచి గృహ, వాణిజ్య వినియోగం ఎక్కువగా ఉంటోంది. కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో సాయంత్రం 7.30 నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య 750 మెగావాట్ల డిమాండ్ ఉన్నట్లు విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సమయంలోనే సరఫరా లోటు ఏర్పడి గ్రామాల్లో కోతలకు కారణం అవుతోంది. ఎడా పెడా విద్యుత్తు కోతలతో గ్రామీణులు అల్లాడుతున్నారు. సాయంత్రం వేళల్లో కోతలు విధిస్తుండటంతో పలు గ్రామాల్లో ప్రజలు సబ్ స్టేషన్లను ముట్టడిస్తున్నారు.

జలాశయాలకు తగ్గిన వరద..

జిల్లాలో జలాశయాలకు వరద నీటి ప్రవాహం తగ్గుతోంది. శ్రీశైలం జలాశయానికి చుక్క నీరు కూడా పై నుండి వచ్చి చేరడం లేదు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి కూడా వరద నీటి ప్రవాహం స్వల్పంగా ఉంది. ఎగువన వర్షాలు కురవకపోవడంతో ఇన్ ఫ్లో చాలా తక్కువగా ఉంటోంది.

23న ట్రిపుల్ ఐటీలో మూడో విడత కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో మిగిలిన సీట్లు భర్తీకి ఈనెల 23వ తేదీన మూడవ విడత కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల కన్వీనర్ ఆచార్య గోపాలరాజు తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న కౌన్సిలింగ్‌కు ఎంపిక జాబితాలోని అభ్యర్థులు అన్ని ధ్రువపత్రాలతో సకాలంలో హాజరవ్వాలని కోరారు.

కమ్ముకుంటున్న కరువు

- 8.14 లక్షల ఎకరాలు బీడు
- ఉమ్మడి అనంత జిల్లాలో 47 మండలాల్లో వర్షాభావం
- 20 శాతం సబ్సిడీతో పంపిణీకి సిద్ధం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

మూడు సంవత్సరాలుగా కరువు ఛాయలు లేవని అనుకుంటుండగానే మరోమారు ఉమ్మడి అనంతపురం జిల్లాను కరువు పలకరిస్తోంది. సీజన్ ముగుస్తున్నా వర్షాభావ పరిస్థితులే నెలకొన్నాయి. ఈ ప్రభావం సాగుపై పడింది. జిల్లాలో సాధారణ సాగులోనే ఎనిమిది లక్షల ఎకరాల్లో ఇప్పటికీ విత్తనం పడలేదు. అందులో సత్యసాయి జిల్లాలో అయితే ఏకంగా 30 శాతమే సాగైంది. అనంతపురం జిల్లాలో 65 శాతం వరకు విత్తనం పడింది. సాగు విస్తీరణం గణనీయంగా తగ్గడం, వేసిన కొద్దిపాటి పంటలు కూడా ఎండిపోయే దశలో ఉండడంతో ఈ సారి కరువు తప్పదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు 16.16 లక్షలు. ప్రస్తుతం సాగు అయ్యింది 8.01 లక్షల ఎకరాలు మాత్రమే. విభజిత జిల్లాల వారీగా చూస్తే సత్యసాయి జిల్లాలో ఏడు లక్షలు సాధారణ సాగయితే..2.07 లక్షల ఎకరాల్లోనే సాగైంది. ఐదు లక్షల ఎకరాల్లో పంటలు సాగవ్వలేదు. ఇక అనంతపురం జిల్లాలో చూస్తే సాధారణ సాగు 9.15 లక్షల ఎకరాలయితే.. దాదాపు ఆరు లక్షల్లో పంటలు సాగయ్యాయి. ప్రధాన పంట వేరుశనగ 15.29 లక్షల ఎకరాలు సాధారణ సాగు అవ్వాల్సి ఉంది. 4.51 లక్షల ఎకరాల్లో సాగైంది. సత్యసాయి జిల్లాలో1.55 లక్షల ఎకరాల్లోనే సాగైంది. ఆగస్టు మొదటి వారం వరకు మాత్రమే వేరుశనగ సాగుకు అనువైన సమయం. ఆ సమయం వరకు కూడా వర్షాలు పడకపోవడంతో వేరుశనగపై ఆశలు ఆవిరయ్యాయి.

47 మండలాల్లో వర్షాభావం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63 మండలాలుంటే 47 మండలాల్లో వర్షాభావం నెలకొంది. ఇందులో ప్రధానంగా ఆరు మండలాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. అనంతపురం జిల్లాలో సాధారణ వర్షపాతం 168 మిల్లీమీటర్లుకు గానూ 127 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 24.3 శాతం తక్కువ వర్షపాతం పడింది. ఈ జిల్లాలో 21 మండలాల్లో వర్షాభావం నెలకొంది. ఇక సత్యసాయి జిల్లాలో సాధారణ వర్షపాతం 189.2 మిల్లీమీటర్లకుగానూ 119.9 మిల్లీమీటర్లు పడింది. ఇందులో ఆరు మండలాల్లో 50 శాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయింది.

20 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలు

ప్రధాన పంటల సాగుకు సమయం పూర్తవడంతో ప్రత్యమ్నాయ విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు సబ్సిడీని ఖరారు చేసింది. వరి విత్తనం కిలో రూ.37.80 పూర్తి స్థాయి ధర అయితే 80 శాతం సబ్సిడీ ప్రకారం రూ.30.24పోనూ రూ.7.56 నాన్ సబ్సిడీ మొత్తాన్ని ఇవ్వాలి. మినుములు, పెసలు కిలో రూ.117.50 పూర్తి స్థాయి ధర ప్రకారం సబ్సిడీ రూ.94 పోనూ నాన్ సబ్సిడీ రూ.23.50 రైతు చెల్లించాలి. కొర్ర కిలో పూర్తి ధర రూ.67.50కిగానూ సబ్సిడీ ధర రూ.54పోనూ రూ.13.50 నాన్ సబ్సిడీ ధర చెల్లించాలి.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate — A Government of India Undertaking

కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్ (13750) 32-26-55/7, కార్ల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ. ఫోన్: 7382616743.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీ వర్ష ఎంటర్‌ప్రైజెస్ ప్రాతినిధ్యం వహిసున్తున్న ప్రొప్రయిటర్ విజయలక్ష్మి రఘుపతుల** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి అకౌంట్ నెం. 37507730000140 క్రింద సొమ్ము **రూ.15,91,730.45 పై|| (అక్షరాల పదిహేను లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ముప్పై రూపాయలు మరియు నలభై ఐదు పైసలు)**, అకౌంట్ నెం. 37509350001054 క్రింద సొమ్ము **రూ.16,403.96 పై|| (అక్షరాల పదహారు వేల నాలుగు వందల మూడు రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు)**, అకౌంట్ నెం. 37509450000105 క్రింద సొమ్ము **రూ.12,40,373.95 పై|| (అక్షరాల పన్నెండు లక్షల నలభై వేల మూడు వందల డబ్బై మూడు రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు)**, అకౌంట్ నెం. 170004330623 క్రింద సొమ్ము **రూ.2,21,985.66 పై|| (అక్షరాల రెండు లక్షల ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మరియు అరవై ఆరు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **31.05.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18-08-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 18.08.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.41,89,487.27** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూల్-ఏ: కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గుణదల సబ్-రిజిస్ట్రీ, ప్రసాదంపాడు గ్రామపంచాయితీ, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 75/8 & 75/9, డోర్ నెం. 6-192 మొత్తం విస్తీర్ణం 435.95 చ||గ|| లేదా 364.51 చ||మీ|| లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 27 చ||గ|| లేదా 22.57 చ||మీ|| విస్తీర్ణం స్థలం మరియు అందులోని ఇల్లు. **హద్దులు:-** తూర్పు: 15.0 అ|| వెడల్పు రోడ్డు, దక్షిణం: ముసునూరి రామకృష్ణ ఆస్తి, పడమర: రామచంద్రారావు ఆస్తి, ఉత్తరం: గూడవల్లి అరుణ ఆస్తి. **షెడ్యూల్-బి:** పైన తెలిపిన మొత్తం స్థలం నందు నిర్మించిన "సాయి టవర్స్", 1వ అంతస్తులో ప్లింత్ ఏరియా 732 చ||అ|| కలిగిన అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్ నెం. FF-1 అన్ని సౌకర్యాలతో. **హద్దులు:-** తూర్పు: బాల్కనీ, దక్షిణం: ఫ్లాట్ నెం.FF-5 ఆస్తి, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: లిఫ్ట్, మెట్లు మరియు ఉమ్మడి వరండా, ఉత్తరం: ఈ ఫ్లాటుకి మరియు ఫ్లాట్ నెం. SF-2 మధ్యనున్న ఉమ్మడి గోడ.

తేది: 18.08.2023, ప్రదేశం:విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

23 నుంచి తెలుగు భాషా వారోత్సవాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ నెల 23 నుంచి వాగ్దేవి సమారాధనం సంస్థ ఆధ్వర్యంలో తెలుగుభాషా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పి.స్వప్న హైందవి ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలను పురస్కరించుకొని 23న 8,9,10వ తరగతుల విద్యార్థులకు పద్య పఠనం పోటీలు, 24న 'తెలుగు భాష మనుగడలో యువత పాత్ర' ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు వ్యాసరచన, 25న 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు కథలు, కవితలు పోటీ, 26న గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబించే సామెతలు పోటీ, 28న క్విజ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యాసంస్థల యాజమాన్యాలు తమ సంస్థలలో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తతీయస్థానాలు పొందిన విద్యార్థుల వివరాలు 28న గురజాడ గహంలో అందజేయాలని, వారికి 29న బహుమతులు అందజేస్తామని తెలిపారు. వివరాలకు 8790607303 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్ (13750)
32-26-55/7, కార్ల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ. ఫోన్: 7382616743.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): M/s వెంకట సాయి మార్కెటింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి పుప్పాల ఇందిరా** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.28,47,673.11 పై॥ (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఆరు వందల డబ్బై మూడు రూపాయలు మరియు పదకొండు పైసలు పైసలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **13.03.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18-08-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 18.08.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.28,72,029.04** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం-1: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్స్, గుణదల సబ్-రిజిస్ట్రీ, రామవరప్పాడు గ్రామ పంచాయితీ ఏరియా, రామవరప్పాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 134/1, 134/2, 125/1బి నందు డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ హైదరాబాద్ వారి ఎల్.పి. నెం. 63/75 ప్రకారం ప్లాట్ నెం.20 నందు 260.0 చ॥గ॥ మరియు ప్లాట్ నెం.13 భాగం నందు 26.54 చ॥గ॥ విస్తీర్ణం కలిపి మొత్తం ఒకే ప్లాట్‌గా 286.54 చ॥గ॥ స్థలం. **హద్దులు:**- తూర్పు: ప్లాట్ నెం. 21 నందు ఆస్తి – 65.3 అ॥, దక్షిణం: 33 అ॥ వెడల్పు పంచాయితీ రోడ్డు-39.0 అ॥, పడమర: ప్లాట్ నెం. 19 నందు ఆస్తి – 67.0 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం. 13 నందు ఆస్తి-39.0 అ॥. ఈ హద్దులలో 286.54 చ॥గ॥ లేదా 239.57 చ॥మీ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 40.93 చ॥గ॥ లేదా 34.22 చ॥మీ॥ స్థలం.

ఐటమ్ నెం-2: పైన తెలిపిన 1వ ఐటమ్ మొత్తం స్థలం నందు రామవరప్పాడు అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం అందులో నిర్మించిన '' సాయి సూర్య ఎన్‌క్లేవ్'', 3వ అంతస్తులో ప్లింత్ ఏరియా 800 చ॥అ॥, ఉమ్మడి ఏరియా 200 చ॥అ॥, పార్కింగ్ ఏరియా 30.0 చ॥అ॥ కలిగిన ఫ్లాట్ నెం. T.F.1 అన్ని సౌకర్యాలతో మరియు ఈజ్‌మెంటరీ హక్కులతో. **హద్దులు:**- తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: ఉమ్మడి వరండా మరియు మెట్లు, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.

తేది: 18.08.2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి తేది: **14.09.2021**న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు / తనఖాదారు/ కో-ఆబ్లిగెంట్స్ / హామీదారులైన: 1) శ్రీ అడపాల పవన్‌కుమార్, తండ్రి: అడపాల సూరిబాబు, 2) శ్రీ అడపాల సూరిబాబు, తండ్రి: శ్రీ ఎ.వెంకటసుబ్బారావు, 3) శ్రీమతి అడపాల వసుంధర, భర్త: శ్రీ అడపాల సూరిబాబు మరియు 4) శ్రీ పినిశెట్టి వివేక్ శరన్, తండ్రి: శ్రీ పినిశెట్టి హరనాథ్** అందరూ నెం.(1), (2) మరియు (3) చిరునామా: ఫ్లాట్ నెం-401, మౌనిక రెసిడెన్సీ, కొబ్బరితోట, మచిలీపట్నం-521002, కృష్ణా జిల్లా మరియు ప్రత్యామ్నాయ చిరునామా: నెం.20/134-2, జడ్‌పి సెంటర్, చిలకలపూడి, మచిలీపట్నం-521002, కృష్ణా జిల్లా మరియు **నెం.(4) చిరునామా:** 16/490-19, వలందపాలెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా-521001 వారిని నోటీసులో తెలిపిన **OD A/c. No. 5787000100001001 క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.27,18,380.72 (అక్షరాల ఇరవై ఏడు లక్షల పద్దెనిమిది వేల మూడు వందల ఎనభై రూపాయలు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే) + 01.09.2021 తేదీనుండి వడ్డీ** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని రుణగ్రహీత, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్-8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని **19 ఆగస్ట్, 2023**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు, తనఖాదారులకు, కో-ఆబ్లిగెంట్స్‌కు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను, తనఖాదారులను మరియు కో-ఆబ్లిగెంట్స్‌ను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియూ, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, మచిలీపట్నం బ్రాంచ్** వారికి చెల్లించ వలసిన బకాయి మొత్తం **OD A/c. No. 5787000100001001 క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.17,33,383.72 (అక్షరాల పదిహేడు లక్షల ముప్పైమూడు వేల మూడు వందల ఎనభై మూడు రూపాయలు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే) + 01.08.2023 తేదీనుండి వడ్డీ ప్లస్ వ్యయాలు బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది.** (సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము).

స్థిరాస్తుల వివరములు

శ్రీ అడపాల పవన్ కుమార్ మరియు శ్రీ పినిశెట్టి వివేక్ శరన్ పేరునగల ఆస్తి. మచిలీపట్నం, మాచవరం, డి.నెం.15/325 & 15/326, ఆర్.యస్.నెం. 243/1, 243/2 నందు 408.18 చ॥గ॥ విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మునిసిపల్ రోడ్డు; **పడమర:** దాసరి రామారావు యొక్క స్థలము వైపుగల సరిహద్దుగోడ మరియు ఇతరుల స్థలము-5'3" + Curve 23' + Curve 11'6" + Curve 18'8"; **ఉత్తరం:** జోగి నాగేశ్వరరావు యొక్క స్థలము మరియు ఇల్లు మరియు ఇతరుల స్థలము (11' + 6'4" + 7'5" + 4' + 37'5" (CURVE 7' + 37") మొత్తము 110'2"; **దక్షిణం:** ఈ స్థలము యొక్క సరిహద్దు గోడ ఇమ్మనేని రాజాబాబు వైపు ఉన్నది-89'. **అక్షాంశము: 16.2034 East మరియు రేఖాంశము: 81.1417 North.**

ప్రదేశము : మాచవరం, మచిలీపట్నం
తేది : 19-08-2023
సం/- ఛీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

అజిత్‌సింగ్ నగర్ బ్రాంచ్ (13757)
అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520015, ఎన్‌టిఆర్ జిల్లా. ఫోన్: 8333047107

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీ భార్గవ్ ఇమ్మడి మరియు మస్తానయ్య బయ్యా** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 7,61,880.63/- (అక్షరాల ఏడు లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మరియు అరవై మూడు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **30.05.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **18-08-2023 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 18.08.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.7,89,664.75** + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, గాంధీనగర్, ఉయ్యూరు జమిందారు వీధి, మున్సిపల్ వార్డు నెం. 18, రెవిన్యూ వార్డు నెం.8, బ్లాక్ నెం. 30, పాత అసెస్‌మెంట్ నెం 12485, క్రొత్త అసెస్‌మెంట్ నెం 110272, తదుపరి అసెస్‌మెంట్ నెం. 14544, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 14544A, ఎన్‌టిఎస్ నెం. 777/17, పాత డి.నెం. 18/116, తదుపరి డి.నెం. 26-16-4, ప్రస్తుత డి.నెం. 26-16-29, 3 ఐటమ్‌లు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 21.31 చ॥గ॥ లేదా 17.81 చ॥మీ॥, మొత్తం స్థలం 191.7.2 చ॥గ॥లో నిర్మించిన గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్తుల రెసిడెన్షియల్ బిల్డింగ్.

ఐటమ్ నెం.1: మొత్తం స్థలంలో 1/3వ భాగం అమ్మిన తరువాత 191.7.2 చ॥గ॥ల అవిభాజ్యపు ఉమ్మడి వాటా 21.31 చ॥గ॥ లేదా 17.81 చ॥మీ॥ మిగతా 1/6వ భాగం 127.86 చ॥గ॥ స్థలం మరియు షాపులో ఉత్తరంవైపు సగం భాగం, బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉత్తరంవైపు. హద్దులు: తూర్పు: ఐటమ్ నెం. 2 ఉమ్మడి దారి – 44'1'', దక్షిణం: కాళ్లకూరి శ్రీ కృష్ణ కుమార్ ప్రహరీ గోడ –39'2'', పడమర: మున్సిపల్ రోడ్డు అని పిలిచే జమిందారి వీధి – 44'1'', ఉత్తరం: ఐటమ్ నెం. 3 ఉమ్మడి దారి–39'2''. **ఐటమ్ నెం.2:** మొత్తం స్థలం 34.20 చ॥గ॥ లేదా 29.63 చ॥మీ॥ లో 1/9వ భాగం అవిభాజ్యపు ఉమ్మడి వాటా దారి స్థలం 3.8 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఇమ్మడి సరోజిని ఆస్తి–51'4'', దక్షిణం: కాళ్లకూరి శ్రీ కృష్ణ కుమార్ ప్రహరీ గోడ –6'0'', పడమర: కొంతమేర ఐటమ్ నెం. 1, కొంతమేర ఐటమ్ నెం. 3 ఉమ్మడి దారి – 51'4'', ఉత్తరం: ఈ ఆస్తిని ప్రహరీ గోడకు అనుకొని ఉన్న సాంబశివరావు ఆస్తి-6'. **ఐటమ్ నెం.3:** మొత్తం స్థలం 31.5 చ॥గ॥ లేదా 26.34 చ॥మీ॥లో 1/9వ భాగం అవిభాజ్యపు వాటా ఉమ్మడి దారి స్థలం 3.5 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఐటమ్ నెం. 2 ఉమ్మడి దారి –7'3'', దక్షిణం: ఐటమ్ నెం. 1 –39'2", పడమర: మున్సిపల్ రోడ్డు అని పిలిచే జమిందారి వీధి – 7'3'', ఉత్తరం: ఈ ఆస్తి ప్రహరీ గోడతో కలిపి వెంబడి సాంబశివరావు ఆస్తి. **మూడు ఐటమ్‌లు కలిపి మొత్తం విస్తీర్ణం 21.31 చ॥గ॥ లేదా 17.81 చ॥మీ॥ ఖాళీ స్థలం మరియు అందులోనున్న బిల్డింగ్.**

తేది: 18.08.2023
ప్రదేశం: అజిత్‌సింగ్‌నగర్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: C1/200/2023 — **ఫారమ్ నెం.VI (ఎ)** — ది.18-08-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాధమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం **టేకూరు** గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ +41.5 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనల ననుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ ప్రభావ మదింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జి 12011/74/2005-ఎ1, తేది. 25-10-2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్టు ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, కె.ఆర్.పురం, పశ్చిమగోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుచూ ప్రభుత్వ (భూసేకరణ), డిపార్టుమెంటు, తేది. 18-06-2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ, విక్రయములు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోవచ్చును.

షెడ్యూలు

గ్రామం: టేకూరు — మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	రి.సర్వే నెం.	విస్తీర్ణం (Sq. ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	7-72	కొర్స రాజులు తండ్రి బుచ్చయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఫారెస్ట్	కోర్సా లచ్చమ్మ	తాటాకు ఇల్లు, పశువుల పాక	సీతాఫలం, తాటి చెట్లు -6
